శ్రీ క్రోధి నామ సంవత్సరం; ఉత్తరాయణం; శిశిర రుతువు, మాఘమాసం, బహుళపక్షం ద్వాదశి: ఉ. 10-32 తదుపరి త్రయోదశి; ఉత్తరాషాఢ: సా. 4-47 తదుపరి శ్రవణం; వర్జ్యం: రా. 8-45 నుంచి 10-20 వరకు; అమృత ఘడియలు: ఉ. 10-19 నుంచి 11-56 వరకు; తిరిగి తె. 6-16 నుంచి; దుర్ముహూర్తం: ఉ. 8-44 నుంచి 9-31 వరకు; తిరిగి రా. 10-59 నుంచి 11-48 వరకు; రాహుకాలం: సా. 3-00 నుంచి 4-30 వరకు సూర్యోదయం: ఉ.6.26; సూర్యాస్తమయం: సా.6.01 కంచి కామకోటి జగద్గురు శ్రీవిజయేంద్ర మహాస్వామి వారి జన్మదినం

# హంస వాయిస్

మా అక్షరం... సామాన్యుడి గళం

మంగళవారం | 25-02-2025 | హైదరాబాద్ | epaper. hamsavoice.in | సంపుటి: 2 | సంచిక: 202 | పేజీలు - 8 | వెల : రూ 6.50

KURNOOL I ANANTHAPURAM I HYDERABAD I VIJAYAWADA I AMARAVATHI I TIRUPATI I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHABUBNAGAR I WARANGAL I KHAMMAM



విలేఖరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ లో వెలువడుతున్న ప్రముఖ తెలుగు దిన పత్రిక హంస వాయిస్ దిన పత్రిక, S2 న్యూస్ ఛానల్ లో పని చేయడానికి ఏపీ, తెలంగాణ లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరో ఇన్చార్జి లు, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి కలవారు ఈ క్రింది అడ్రస్ లో సంప్రదించవచ్చు.

Office Adress:
Hamsa Voice Telugu Daily
Plot No: 601, Moghul's Court,
Alimineti Madhava Reddy Flyover,
Fateh Maidan, Abids,
Hyderabad, Telangana
Pin : 500001
Cell No: 9949246060, 6303577627


## 32మంది ఆప్ ఎమ్మెల్యేలు
# నాతో టచ్‌లో..
### కాంగ్రెస్ నేత సంచలన వ్యాఖ్యలు




**చండీగఢ్,హంస వాయిస్:**
కాంగ్రెస్, ఆప్ నేతల మధ్య పరస్పర ఆరోపణలు పంజాబ్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 32మంది ఎమ్మెల్యేలు, మంత్రులు తనతో టచ్‌లో ఉన్నట్లు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ సింగ్ బజ్వా సంచలన వ్యాఖ్యలు చేశారు. మరికొందరు ఆప్ ఎమ్మెల్యేలు భాజపాతో కూడా టచ్‌లో ఉండే అవకాశం ఉందని ఆరోపించారు.

(మిగతా 2 లో)

## అది సూపర్ ఫుడ్.. ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా

బిహార్ పర్యటనలో భాగంగా తాను తీసుకునే ఒక ఆహార పదార్థం గురించి ప్రధాని మోదీ వెల్లడి 2



## 11 మందితో వెళ్లింది.. 11 నిమిషాలు ఉండేందుకా?: జగన్‌పై షర్మిల ఫైర్ 2





## వన్యప్రాణుల సంరక్షణపై ప్రభుత్వం దృఢ సంకల్పం

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ 2




## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా
# ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్

**దిల్లీ,హంస వాయిస్:**
తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఏపీలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావు పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది.

**ముఖ్యమైన తేదీలు**
**ఎన్నికల నోటిఫికేషన్ జారీ:** మార్చి 3
**నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం:** మార్చి 10
**నామినేషన్ల పరిశీలన:** మార్చి 11
**నామినేషన్ల ఉపసంహరణ:** మార్చి 13
**పోలింగ్:** మార్చి 20 (ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు)
**ఓట్ల లెక్కింపు:** మార్చి 20 (పోలింగ్ ముగిసిన తర్వాత సాయంత్రం 5 గంటల నుంచి)

## రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం

భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శ 2



## ఫాంహౌస్‌లో కూర్చుని
# కేసీఆర్ కుట్రలు



### సీఎం రేవంత్‌రెడ్డి
### ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం
### నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు
### కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ
### భారాస ఎందుకు పోటీ చేయడం లేదు?
### తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర

**నిజామాబాద్,హంస వాయిస్:**
తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలక పాత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు.

**ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం**
''కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు.. ఇక ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్‌లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదు. మా ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశాం.

(మిగతా 2 లో)

## 'మేడిగడ్డ' కుంగిన వ్యవహారం..
### కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌పై తీర్పు రిజర్వు



**హైదరాబాద్,హంస వాయిస్:**
మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై ఇరువైపుల వాదనలను ముగించిన ఉన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు

(మిగతా 2 లో)



## చట్ట సభల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు
# రిజర్వేషన్లు కల్పించాలి
### కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి విజ్ఞప్తి
### జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబకు వినతిపత్రం అందజేసిన ఇందిరా శోభన్


**హైదరాబాద్, ఫిబ్రవరి 24(హంస వాయిస్):**
చట్ట సభల్లో మహిళలకు కేటాయించనున్న 33 శాతం సీట్లలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్ల కల్పించాలని అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబాను కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆల్కలంబాను కలిసి, ఆమెకు ఇందిరా శోభన్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 33 శాతం సీట్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే ఆయా వర్గాల్లోని మహిళా నాయకురాళ్లకు అన్యాయం జరుగుతుందన్నారు. అగ్రవర్ణ మహిళలకు ఉన్న రాజకీయ పలుకుబడి, ఆర్థిక శక్తుల అండ, ఇతర వర్గాల్లోని మహిళలకు ఉండవన్నారు. ఈ నేపథ్యంలోనే మహిళలకు కేటాయించే సీట్లలోనూ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల మహిళల సాధికారతకు ప్రాధాన్యతను ఇచ్చే కాంగ్రెస్ పార్టీ, జాతీయ స్థాయిలో ఈ అంశంలో ఓ స్టాండ్ తీసుకోవాలని ఇందిరా శోభన్ విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పార్లమెంటులో కొట్లాడుతున్న ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని ఆల్క లంబాను ఇందిరా శోభన్ కోరారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాల మహిళలకు సాధికారత చేకూరాలంటే, చట్ట సభల్లో వారి వాటా వారికి దక్కాల్సిన అవసరం ఉందని రాహుల్‌గాంధీ గారు గ్రహించి, బీసీ ఎజెండాను ఎత్తుకున్నారు అని ఇందిరా శోభన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళా కాంగ్రెస్ తరపున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే, తెలంగాణలో కూడా సీఎం రేవంత్‌రెడ్డి కులగణన చేయించారని ఇందిరా శోభన్ ఆమె దృష్టికి తీసుకున్నారు.

## త్రిముఖ పోరు.. ప్రచార జోరు

మండలి అభ్యర్థుల పోటాపోటీ వ్యూహ రచనలు 2



## అమెరికా ఇచ్చింది 100 బిలియన్ డాలర్లే..
# 500 బిలియన్ డాలర్లు కాదు
### జెలెన్‌స్కీ కౌంటర్



**ఉక్రెయిన్,హంస వాయిస్:**
రష్యాపై యుద్ధం చేసేందుకు తమకు అమెరికా అందించిన సాయం 100 బిలియన్ డాలర్లే అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ యుద్ధంలో ఆయుధాల కోసం ఇప్పటి వరకు 320 బిలియన్ డాలర్లు ఖర్చుకాగా.. ఇందులో 120 బిలియన్ల డాలర్లను ప్రజల నుంచి సేకరించామని.. మరో 200 బిలియన్ డాలర్లను ఐరోపా సమాఖ్య, అమెరికా అందించాయని జెలెన్‌స్కీ కీవ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ''మొత్తంగా అమెరికా నుంచి 67 బిలియన్ డాలర్లు విలువైన ఆయుధాలు.. 31.5 బిలియన్ డాలర్ల బడ్జెట్ సపోర్ట్ మాత్రమే అందాయి. ఎవరైనా సరే దానిని 500 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టి అంతమొత్తం ఖనిజ సంపద ఇవ్వమని

(మిగతా 2 లో)



## ‘మేడిగడ్డ’ కుంగిన వ్యవహారం.. కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌పై తీర్పు రిజర్వు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దీన్ని విచారణకు స్వీకరిస్తూ జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసులు జారీ చేసింది. జిల్లా కోర్టుకు పరిధి లేకుండా ఉత్తర్వులు జారీ చేసిందంటూ వారిద్దరూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఫిర్యాదుదారు రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. ఫిర్యాదుదారు మృతి చెందితే పిటిషన్‌కు విచారణార్హత ఏ విధంగా ఉంటుందని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతిచెందినా పిటిషన్‌ను విచారించవచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కోర్టు పరిధిలేకుండా ఉత్తర్వులు జారీ చేసిందని కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది.

# ఫాంహౌస్‌లో కూర్చుని కేసీఆర్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

**నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు**

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్‌కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్1 ఉద్యోగం ఇచ్చాం. పారా అథ్లెట్, వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటి స్థలం, రూ.25లక్షలు ఇచ్చాం.

**కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ**

26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేశాం. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం.

**భారాస ఎందుకు పోటీ చేయడం లేదు?**

భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందాలు కుదిరాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస ఎందుకు పోటీ చేయడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌ను భాజపా కాపాడుతోంది. ఆ కేసును అడ్డుపెట్టుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస మద్దతు తీసుకుంటోంది. భాజపాకు మద్దతు ఇవ్వకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ తప్పదని వారిని బెదిరించారు. అమెరికాకు పారిపోయిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును కేంద్రం ఎందుకు రప్పించడం లేదు? రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని కేంద్రాన్ని కోరితే ఎందుకు పక్కన పెట్టారు? ఈకార్ రేసింగ్ కేసులో ఈడీ అధికారులు కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?'' అని రేవంత్ ప్రశ్నించారు.





## 11 మందితో వెళ్లింది.. 11 నిమిషాలు ఉండేందుకా?: జగన్‌పై షర్మిల ఫైర్

**విజయవాడ:** జనాలు ఛీకొడుతున్నా వైకాపా అధ్యక్షుడు జగన్ తీరు మారడం లేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. నేడు అసెంబ్లీకి వచ్చింది 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండేందుకా? అని నిలదీశారు. ఈ మేరకు ‘ఎక్స్’లో ఆమె పోస్ట్ చేశారు. ‘‘ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా? సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వచ్చారా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా? ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారు. వైకాపా సభ్యులకు పదవులు ముఖ్యం కాదు అనుకుంటే.. ప్రజాసమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే మంగళవారం నుంచి అసెంబ్లీకి వెళ్లాలి. సభకు వెళ్లే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం'' అని షర్మిల పేర్కొన్నారు. మరోవైపు గవర్నర్ ప్రసంగంపై షర్మిల విమర్శలు గుప్పించారు. ఆ ప్రసంగంలో పసలేదన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన లేదని ఆక్షేపించారు. హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశను మిగిల్చిందన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణపై ప్రభుత్వం దృఢ సంకల్పం

**హైదరాబాద్:**

వన్యప్రాణుల సంరక్షణపై ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. సచివాలయంలో సోమవారం రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు 8వ సమావేశం జరిగింది. వన్యప్రాణుల సంరక్షణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు సంబంధించిన అభివృద్ధిపై చర్చించారు. పోచారం వన్యప్రాణుల అభయారణ్యం నుంచి వెళ్లే మెదక్‌ఎల్లారెడ్డి రహదారి విస్తరణకు అనుమతి మంజూరు, అటవీ ప్రాంతాల్లో ఓఎఫ్‌సీ లైన్ల ఏర్పాటు ప్రతిపాదన, ములుగు 11కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణం, నాగర్జునసాగర్ డివిజన్‌లో పెద్దగట్టు ఎత్తిపోతల పథకానికి అనుమతి వంటి నిర్ణయాలను తీసుకున్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో భారీ వాహనాల రాకపోకలపై నిషేధాన్ని తొలగించే అంశాలను పరిశీలించాలన్నారు. ఎమ్మెల్యేలు వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నదీమ్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ పాల్గొన్నారు. సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారుల బృందం సోమవారం కెన్యా, టాంజానియా దేశాలకు వెళ్లింది. ప్రకృతి పర్యాటకంలో ఆయా దేశాలు అనుసరిస్తున్న విధానాలు, వన్యప్రాణుల నిర్వహణలో అనుసరిస్తున్న వ్యూహాలపై బృందం అధ్యయనం చేయనుంది. ఐఎఫ్ఎస్ అధికారుల స్టడీ టూర్ ఫిబ్రవరి 27 వరకు కొనసాగనుంది. ఈ బృందంలో సీఎం కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, అదనపు పీసీసీఎఫ్ సునీత భగవత్, ప్రాజెక్టు టైగర్ ఫీల్డ్ సంచాలకులు శాంతారామ్, జూపార్కుల డైరెక్టర్ సునీల్ హేరామత్, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఈడీ రంజిత్ నాయక్ తదితరులు ఉన్నారు.

## అది సూపర్ ఫుడ్.. ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా



**పట్నా:** మఖానా సూపర్ ఫుడ్ అని, అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు అది తన ఆహారంలో భాగమయ్యేలా చూసుకుంటానని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న చాలామంది ప్రజలకు అల్పాహారంలో మఖానా ఉంటుందని, అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని పేర్కొన్నారు. సోమవారం బిహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించిన సందర్భంగా.. తన ఆహారపు అలవాటు గురించి చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వార్షిక బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ‘మఖానా బోర్డు ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. ఈ బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలనూ పొందేలా బోర్డు చూస్తుంది’ అని మంత్రి వివరించారు. దీనికి గుర్తుగా భాగల్‌పుర్ కార్యక్రమంలో మోదీకి మఖానాతో చేసిన దండను వేసి గౌరవించారు.

**లాలూ వ్యాఖ్యలు.. మండిపడిన ప్రధాని**

దిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసి వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ‘‘ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహణలో ఐక్యత కనిపిస్తోంది. భారతదేశ అద్భుతమైన వారసత్వాన్ని కాపాడేందుకు, భవిష్యత్తు నిర్మాణం కోసం ఎన్డీయే ప్రభుత్వం అందరితో కలిసి పనిచేస్తోంది. ఆటవిక రాజ్యాన్ని ప్రోత్సహించే ఈ వ్యక్తులు మన వారసత్వాన్ని, విశ్వాసాలను ద్వేషిస్తున్నారు'' అని బిహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దుయ్యబట్టారు. కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో ఇటీవల న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఇతర రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. దీనిపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందిస్తూ.. కుంభమేళా అర్థంలేనిదని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా బుజ్జగింపు రాజకీయమని ఆ విమర్శలను భాజపా తిప్పికొట్టింది. తాజాగా పీఎం స్పందించారు. ఇక ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

## రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం

**నల్గొండ:**



పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ఓ ఉద్యోగి కోర్టును ఆశ్రయించి తనకు రావాల్సిన ప్రయోజనాలను పొందాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. నల్గొండ భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘‘రిటైర్ అయిన రోజే ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇస్తామని గతంలో కేసీఆర్ ప్రకటించారు. గత సీఎం రూ.7లక్షల కోట్లు అప్పు చేసి రేవంత్‌రెడ్డి చేతికి చిప్ప ఇచ్చారు. అనుభవం లేని కొత్త సీఎం రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి నెట్టారు. సరైన వైద్య సేవలు అందట్లేదని ప్రభుత్వ ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు డీఏలను పెండింగ్‌లో పెట్టింది. ఐదేళ్లకోసారి పీఆర్‌సీ అమలు చేయాల్సి ఉంటే దాన్ని పట్టించుకోవట్లేదు. బిల్లులు చెల్లించకపోవడంతో ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఆస్పత్రులు పట్టించుకోవడం లేదు'' అని లక్ష్మణ్ అన్నారు.

## 32మంది ఆప్ ఎమ్మెల్యేలు నాతో టచ్‌లో..

(మొదటి పేజీ తరువాయి)

‘‘ఇదే విషయం మళ్లీ చెబుతున్నా.. నాతో 32మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు. ఎమ్మెల్యేలు మాత్రమే కాదు.. వీరిలో కొందరు మంత్రులూ ఉన్నారు. పంజాబ్ ఆప్ చీఫ్ అమన్ అరోడాకు కూడా ఈ విషయం తెలుసు. ఆప్ ఎమ్మెల్యేలందరికీ ఇదే చివరి ఛాన్స్ అని అర్థమైంది. అందుకే టికెట్ల కోసం వారు కొత్త పార్టీల వైపు చూస్తున్నారు. సీఎం భగవంత్ మాన్ సైతం భాజపాతో టచ్‌లో ఉన్నారు. కేజ్రీవాల్ ఆయన్ను తొలగిస్తే భాజపాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. నా 45 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఏనాడూ తప్పుడు ప్రకటన చేయలేదు. ఆప్ సర్కార్‌ను పడగొట్టే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదని గతంలోనే చెప్పాం. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఆలోచన మాకు లేదు. ఆ పని భాజపానే చేస్తుంది'' అని బజ్వా వ్యాఖ్యానించారు.

**తిప్పికొట్టిన ఆప్ నేత అమన్ అరోడా**

బజ్వా చేసిన వ్యాఖ్యలపై ఆప్ పంజాబ్ రాష్ట్ర చీఫ్, మంత్రి అమన్ అరోడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతాప్ సింగ్ బజ్వానే భాజపాలో చేరతారంటూ తిప్పికొట్టారు. ‘కాంగ్రెస్ నేత బజ్వా భాజపాలో చేరడం దాదాపు ఖాయమైంది. భాజపాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఏం చేశారో, ఏ భాజపా సీనియర్ నేతలను కలిశారో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బజ్వాను అడగాలి'' అని కోరారు.



## త్రిముఖ పోరు.. ప్రచార జోరు

**కరీంనగర్:**



ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీలు జోరు పెంచాయి. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీకి సంబంధించి క్షేత్ర స్థాయిలో రసవత్తర పోరు కనిపిస్తోంది. అభ్యర్థులు, పార్టీల పోటాపోటీ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ప్రచారానికి కేవలం రెండు రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో హామీల అస్త్రశస్త్రాలను సంధిస్తున్నారు. నేరుగా ఓటర్లను కలిసే ప్రయత్నాలు చేస్తున్నారు. వారం రోజులుగా ఉమ్మడి జిల్లాలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, భాజపా, బీఎస్పీలు సమావేశాల నిర్వహణతో ప్రచారాన్ని తారా స్థాయికి తీసుకెళ్లాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అభ్యర్థుల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. ప్రధానంగా పట్టభద్రుల స్థానంలో త్రిముఖ పోటీ ఉండగా మిగతా అభ్యర్థులు కూడా గెలుపే లక్ష్యంగా ప్రయత్నిస్తున్నారు.

**కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకం**

సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇందుకోసం పీసీసీ అధినేత సహా రాష్ట్ర మంత్రులంతా 15 జిల్లాల పరిధిలో ప్రచారం ముమ్మరం చేశారు. అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగులు, ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామంటూ హామీలిస్తున్నారు. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఓటర్లకు అర్థమయ్యేలా వివరిస్తూ మొదటి ప్రాధాన్య ఓటే లక్ష్యంగా పెట్టుకున్నారు. మండలాలు, గ్రామాల వారీగా కమిటీలు వేసి ఓటర్లను కలిసే బాధ్యతలను పార్టీ శ్రేణులకు అప్పగించారు. ప్రతి 50 మంది ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించి ఓటర్ల మెప్పు పొందే పనిలో తలమునకలయ్యారు.

**బీఎస్పీ ప్రత్యేక పోరాట పంథా**

పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఎస్పీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ తనదైన పోరాట పంథా కనబరుస్తున్నారు. సహాయ ఆచార్యుడి ఉద్యోగాన్ని వదిలి ఎన్నికల బరిలో నిలిచిన ఆయన గెలుపు కోసం శ్రేణులు ప్రచార జోరు చూపిస్తున్నాయి. బీసీ నినాదాన్ని ఎత్తుకొని ఎట్టి పరిస్థితుల్లో తమ అభ్యర్థిని గెలిపిస్తామంటూ ప్రచార వేగాన్ని పెంచారు. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా కొత్త ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా వివిధ సంఘాల మద్దతుతో విజయం సాధిస్తానన్న ధీమాతో హరికృష్ణ ఉన్నారు.

**భాజపా కదన కుతూహలం**


పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల బలం ఉన్న స్థానంలో రెండు ఎమ్మెల్సీలను గెలవాలన్న కుతూహలాన్ని కమలనాథులు కనబరుస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమరయ్యను, పట్టభద్రుల స్థానానికి అంజిరెడ్డిని బరిలో దింపిన కమలం పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. ప్రత్యర్థులకు తీసిపోకుండా ప్రచారంలో గట్టి పోరాటం చూపుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు సరికొత్త హామీలు ఇస్తూ ఇటు ఉపాధ్యాయులను, అటు పట్టభద్రులను తమ వైపునకు తిప్పుకోవడానికి దూకుడు పెంచింది. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు స్థానాల్ని కైవసం చేసుకోవాలని కాషాయ దండు భావిస్తోంది.

## అమెరికా ఇచ్చింది 100 బిలియన్ డాలర్లే.. 500 బిలియన్ డాలర్లు కాదు

(మొదటి పేజీ తరువాయి)

అడగకూడదు'' అని పేర్కొన్నారని కీవ్ ఇండిపెండెంట్ పత్రిక పేర్కొంది. ఉక్రెయిన్‌కు యుద్ధంలో మద్దతు కొనసాగాలంటే బదులుగా 500 బిలియన్ డాలర్ల విలువైన ఖనిజాలను తమకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ డీల్‌కు కీవ్ కూడా సానుకూలంగా ఉందని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో అమెరికా అధ్యక్షుడు కీవ్‌కు అందించిన సాయాన్ని రకరకాలుగా చెప్పారు. ఓ సందర్భంగా ఏకంగా 350 బిలియన్ డాలర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. నేటితో ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. మరోవైపు దీనికి ఒక రోజు ముందు రష్యా ఏకంగా 267 డ్రోన్లతో కీవ్‌పై దాడులు నిర్వహించింది. ఈ స్థాయిలో వీటిని వాడటం ఇదే తొలిసారి. 2022 ఫిబ్రవరి 24న ‘ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్’ పేరుతో రష్యా యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్‌బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తమ లక్ష్యాలుగా పుతిన్ ప్రకటించారు. మొదట్లో మాస్కో సేనలు దూకుడు కనబర్చినా.. అనంతరం పాశ్చాత్య దేశాల ఆయుధ సాయంతో కీవ్ సైతం దీటుగా స్పందించింది. మూడేళ్లలో ఇరువైపులా లక్షలాది మంది సైనికులు మరణించారు/గాయపడ్డారు. కోట్ల డాలర్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది.





# చంపాల్సింది కులాన్ని... ప్రేమికుల్ని కాదు!

భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో అంబేడ్కర్ మాట్లాడుతూ... 'మనం రేపటి నుండి రాజకీయంగా ఓటు ద్వారా మనిషికి ఒకే విలువను సాధించుకున్నాం. కానీ సామాజికంగా సమానతను సాధించుకోవాల్సి ఉంది' అన్నారు. కులమత అంతరాలు ఆర్థిక అసమానతలు, దోపిడీ పీడనలు లేని సమాజాన్ని కలగన్న ఆనాటి మహనీయుల కలలు ఇంకా నెరవేరనే లేదు.

భారతదేశ చాతుర్వర్ణ కుల వ్యవస్థ భారత సమాజాన్ని నిలువునా చీల్చిందనీ, కుల నిర్మూలన జరగకుండా, అంధ విశ్వాసాలు తొలగి పోకుండా సమాజం పురోగమించదనీ, ఆ లక్ష్యాల సాధన కోసం రాజ్యాంగ స్ఫూర్తితో సమాజాన్ని పాలకులు ముందుకు నడపాలి. అయితే వారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కులాల దొంతరలలోని కులాలను స్థిరీకరిస్తూ, అంతరాలను పెంచి పోషిస్తున్నారు.

కులం కట్టుబాట్లను అనుసరించి... తమ ఇష్టానిష్టాలకు భిన్నంగా ఆ యా కులాల్లోనే వివా హాలు చేసుకోవడం ఒకరకంగా దోపిడీకి గురికావడం లాంటిదే. రెండు వందల ఏళ్ల నాడే సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలేలు ఈ కుల కట్టుబాట్లను తుదముట్టిస్తూ, కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్స హించారు. ప్రేమించి పెళ్లి చేసుకోవా లనుకునే జంటలకు కాని, కులమత అడ్డుకోటలను కూల్చాలనుకునే ప్రేమి కులకు కాని, కుల కట్టుబాట్లు, సంప్రదాయాలు, పెళ్లి తంతులు ఇష్టం లేకపోయినా తల్లిదండ్రుల బలవంతం మీద పెళ్లిళ్లు చేసుకొనేవారు అనేకమంది విడిపోతున్నారు.

ఇవాళ కుటుంబంలో అమ్మాయి పుట్టిందంటే భయపడే పరిస్థితి ఎందుకుంది? ఆమె పెరిగి, పెద్దదై పెళ్లి చేసుకునేదాకా తల్లితండ్రులు భయాందోళనలకు గురికావలసి రావడానికి కారణం ఏమిటి? సమాజంలో పాతుకుపోయిన మనువాదమే కదా. 'న స్త్రీ స్వాతంత్ర్య మర్హసి' (ఏ స్త్రీ కూడా స్వేచ్ఛకు అర్హురాలు కాదు) అనే భావం నరనరాల్లో జీర్ణించుకున్న సమాజం కదా మనది. స్త్రీని ఒక వస్తువుగా, ఆస్తిగా, కుటుంబ పరువును కాపాడవలసిన జీవిగా పురుషాధిక్య సమాజం చూడటం వల్లే... ఆమె కులాంతర, మతాంతర వివాహాలు చేసుకుంటే పరువు హత్యలకు పాల్పడుతున్నారు.

రాజ్యాంగం మనిషికి స్వేచ్ఛగా బ్రతికే హక్కుని ప్రసాదించింది. ఇష్టమైనవారిని కులమతాల ప్రసక్తి లేకుండా వివాహమాడే స్వేచ్ఛను కల్పించింది. వరకట్నం చట్ట వ్యతిరేకమని తెలిసినా పట్టించుకుంటున్నది ఎంతమంది? కట్నాలు లేకుండా, కులపట్టింపులు లేకుండా తమకి ఇష్టమైన వారిని పెళ్లి చేసుకుంటే వారి మీద కత్తులు నూరటం దుర్మార్గం. ఇవాళ్టి సామాజిక సందర్భంలో పిల్లలు ఒకరిని ఒకరు కలుసు కోవడం, తెలుసుకోవడం, భావి జీవితం గురించి కలలు కనటం అనేది చాలా సహజాతి సహజమైన పరిణామం. ఇందుకు తల్లిదండ్రులు, సమాజం ప్రోత్సహించాల్సిందిపోయి... వాళ్ళు ఏదో సమాజానికి కీడు చేస్తున్నట్టు నియంత్రించడం తగదు. కులం అనే ఒక కాగితపు పులిని చూసి మనిషి తన కన్న బిడ్డల్ని చంపుకొనే క్రూర జంతువుగా మారడం దారుణం. కుల పెద్దలుగా చలామణీ అయ్యేవారు, నాయకులు కులాంతర వివాహం చేసుకున్న జంటల్ని వెంటాడి వేధిస్తు న్నారు.

సినిమాల్లో ప్రేమల్ని, ప్రేమికుల కష్టాల్ని చూసి కన్నీళ్లు కార్చే పెద్దలు, తమ కడుపున పుట్టిన బిడ్డలు తమకి ఇష్టం వచ్చిన అబ్బాయినో, అమ్మాయినో కోరుకుంటే... పరువు పోయిందని హత్యలకు తెగపడటం చూస్తూనే ఉన్నాం. సూర్యాపేటలో బంటినీ, మిర్యాలగూడలో ప్రణయ్ లాంటి ప్రేమికులనూ చంపడం ఇందుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి వాళ్లపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవలసి ఉంది. ప్రేమ వివాహాలు, కులాంతర పెళ్లిళ్లు చేసుకునే పిల్లలకు చట్టం, సమాజం మద్దతుగా నిలవాలి. తమ ఇష్టాలకు అనుగుణంగా పెళ్లిళ్లు చేసుకునే పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరించడం ద్వారా నిజమైన ప్రేమికుల్ని కాపాడుకోవాల్సి ఉంది. అలాగే వాళ్లకు నచ్చకపోతే విడిపోయి స్వేచ్ఛగా బ్రతికే అవకాశాలను కూడా సమాజం ఇవ్వాలి. కులాంతర వివాహం... మానసిక, శారీరక వైకల్యం లేని క్రియాశీల భవిష్యత్ తరానికి బాటలు వేస్తుంది. కులాంతర వివాహాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రోత్సాహ కాలు పెంచాలి. ఈ జంటలపై దాడులు చేసేవారిని ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వెంటనే విచారణ చేసి శిక్షించాలి.

**గమనిక**

**ఎడిటోరియల్ పేజీకి మీ వ్యాసాలు పంపాలి అనుకుంటే e-mail id: hamsavoiceeditorials@gmail.com కి పంపండి. మీ వ్యాసాలు మేము ప్రచురిస్తాం.**

# ఉక్రెయిన్ భవిష్యత్తు ఏమిటి?

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మధ్య మాటలయుద్ధం చూస్తుంటే ఉక్రెయిన్‌ను అమెరికా పూర్తిగా ఒంటరి చేసేలా కనిపిస్తున్నది. యురోపియన్ యూనియన్ దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, ఆ దేశాలు ప్రస్తుతానికి అమెరికాపైనే ఆధారపడి ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడు నాలుగుదారుల కూడలిలోకి చేరుకుంది. ఏ యుద్ధం అయినా ఏదో ఒకరోజు ముగియవలసిందే. అయితే, మొదలుపెట్టిన వారికి అనుకూలంగానే యుద్ధం ముగియాలని గ్యారెంటీ ఏమీ లేదు. కానీ కీలకమైన యుద్ధాల ముగింపు ప్రపంచ బలాబలాలలో మార్పులు తెస్తాయి. నూతన కూటములు, నూతన అధికార క్రమాలు మొదలవుతాయి.



2021 ఆగస్టులో అమెరికా తనను నమ్ముకున్న వారిని నట్టేట ముంచి, మంచి మంచి ఆయుధాలను వదిలిపెట్టి, ఆఫ్ఘనిస్తాన్ నుండి పలాయనం చిత్తగించింది. ఈ పరిణామం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ధైర్యాన్నిచ్చింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఎప్పటినుండో రగులుతున్న ఘర్షణలను సైనికంగా పరిష్కరించాలనుకున్నాడు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోబోతున్నట్లుగా ప్రకటనలు ఇవ్వడం, నాటో కూడా ప్రయత్నాలు మొదలుపెట్టడంతో పుతిన్‌కు ఇది సాకుగా ఉపకరించింది. రష్యా భద్రతకు ప్రమాదం ఏర్పడబోతున్నదనే పేరుతో 2022 ఫిబ్రవరి 14న ఉక్రెయిన్‌పై పుతిన్ యుద్ధం మొదలుపెట్టాడు.

పుతిన్ 2014లో ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న క్రిమియాను తిరిగి రష్యాలో విలీనం చేసినప్పటినుండే, నాటో ఉక్రెయిన్‌ను సైనికంగా బలోపేతం చేస్తూ వస్తున్నది. ప్రపంచాధిపత్య పోరులో భాగంగా రష్యాను కట్టడి చేయడం కొరకు ఉక్రెయిన్ సైనిక శక్తిని పెంచడం అమెరికాకు అవసరం కూడా. ప్రత్యర్థులను తక్కువగా అంచనా వేసి యుద్ధానికి దిగడంతో ప్రారంభంలో రష్యాకు తీవ్రనష్టాలు ఎదురైనాయి. యుద్ధం ప్రారంభంలో, జెలెన్స్కీ దేశం విడిచిపోయేందుకు అమెరికా సహకరిస్తుందని ప్రకటించిన జో బైడెన్, రష్యాకు జరిగిన నష్టాలను చూసిన తర్వాత ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆర్థిక, ఆయుధ సహాయం చేయడం మొదలుపెట్టాడు. రష్యాపైన అంతా పెద్దఎత్తున ఆంక్షలు విధించారు. మొదట్లో సమస్య పరిష్కారం కొరకు ఒకటి రెండు సమావేశాలు జరిగినా, యుద్ధక్షేత్రంలో రష్యాకు గట్టిజవాబు చెప్పగలమని నాటో దేశాలు విశ్వసించాయి.

అమెరికా, నాటోదేశాలు ఉక్రెయిన్‌కు అన్ని రకాల ఆయుధసాయం చేశాయి. ఉపగ్రహ సమాచారాన్ని, ఆధునిక డ్రోన్లను ఇచ్చాయి. అయితే పాశ్చాత్య మీడియా ప్రచారం చేసినట్లుగా రష్యా శక్తి అంతరించిపోలేదు. కాకపోతే 2022 ఆగస్టులో నాటో ఆయుధాలతో ఉక్రెయిన్ చేసిన బలమైన ఎదురుదాడితో యుద్ధస్థితిలో ప్రతిష్టంభన ఏర్పడింది. అక్కడి నుండి ఈ యుద్ధం మన పౌరాణిక సినిమాలలో చూపినట్టు-ఒకరు నిప్పుల బాణాలు వేస్తే మరొకరు నీళ్ల బాణాలు వేసినట్లు- సాగింది. ఉక్రెయిన్ సైన్యాలు నాటో అందించిన కొత్త ఆయుధాలను ఉపయోగించినప్పుడల్లా రష్యా కొద్దిగా వెనక్కు తగ్గేది. వాటి గురించి అర్థం కాగానే ఎదురు దెబ్బతీసేది. అమెరికన్ అబ్రాం ట్యాంకులు, జర్మన్ లెపర్డ్ ట్యాంకులకు ఎదురే లేదని నాటో చెప్పుకుంది కానీ, వాటినీ రష్యా ధ్వంసం చేసింది. అన్ని రకాల క్షిపణులను రష్యన్ సైన్యాలు కూల్చివేశాయి. ఆధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను అధిగమించి ఉక్రెయిన్ నగరాలపై రష్యా బాంబులు కురిపిస్తూ పోయింది. ఒకదశలో నాటో సైనిక సలహాదారులు రూపొందించిన ప్రణాళిక ప్రకారం ఉక్రెయిన్ సైన్యాలు అకస్మాత్తుగా, ప్రధాన యుద్ధ రంగానికి దూరంగా రష్యాకు చెందిన కురుస్క్ ప్రాంతంలో కొంత భాగాన్ని ఆక్రమించుకున్నాయి. కురుస్క్‌ను రక్షించుకోవడం కొరకు ప్రధాన యుద్ధరంగం నుండి కొంత సైన్యాన్ని రష్యా ఉపసంహరించుకొని అక్కడకు పంపుతుందని నాటో ఆశించింది. కానీ, ఈ పురాతన ఎత్తుగడను సైతం రష్యా సులువుగా తిప్పికొట్టింది. ఉక్రెయిన్ సైన్యాన్ని కురుస్క్ నుండి వెళ్లగొట్టడానికి రష్యన్ సైనికులకు తోడుగా నార్త్ కొరియా సైనికులు కూడా వచ్చారు.

ఇంతలోగా అమెరికా ఎన్నికలు ముంచుకొచ్చి ఉక్రెయిన్ పరిస్థితి మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అయింది. ట్రంప్ వస్తే ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం ఆగిపోవచ్చునని అందరూ ఊహించినదే. పదవి చేపట్టడంతోనే ఆయన ఈ యుద్ధం ముగింపు కొరకు రష్యాతో చర్చల కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈయూ, ఉక్రెయిన్‌కు ఈ చర్చలలో స్థానం లేకుండా చేశాడు. ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుంది కాని దాని పాత సరిహద్దులు మారిపోవచ్చు అని ట్రంప్ అంటున్నారు. అంటే రష్యా ఆక్రమించుకున్న ఉక్రెయిన్ తూర్పు ప్రాంతం రష్యాకే పోతుందని అర్థం. అలాగే ఉక్రెయిన్ రక్షణ గ్యారంటీలో అమెరికా సైన్యం ఉండదట. యుద్ధానికి మూలకారణమైన నాటో సభ్యత్వం ఉక్రెయిన్‌కు ఇవ్వడం సాధ్యమయ్యే పని కాదని కూడా ట్రంప్ తెగేసి చెప్పారు. అమెరికా వైఖరితో దిగ్భ్రాంతిచెందిన ఈయూ దేశాలు చర్చల్లో తమనూ, ఉక్రెయిన్‌ను భాగం చేయనందుకు అమెరికాను విమర్శిస్తున్నాయి.

యుద్ధం ముగింపు కొరకు జరుగుతున్న చర్చల క్రమాన్ని, ఈయూ, అమెరికా మధ్య పెరుగుతున్న అపనమ్మకాన్ని, అమెరికా రష్యాల మధ్య చిగురిస్తున్న స్నేహాన్ని చూసినప్పుడు కొత్తకూటముల ఉదయమేదో జరగబోతున్నట్లు కనిపిస్తున్నది. రష్యాకు అమెరికా స్నేహ హస్తాన్ని అందిస్తూనే మరోవైపు చైనాతో కఠినంగా వ్యవహరిస్తున్నది. ఇప్పుడు అమెరికాకు ప్రధాన శత్రువు చైనానే. చైనా నాయకత్వంలోని బ్రిక్స్‌తోనే అమెరికాకు ప్రమాదం. రష్యా చైనాలను ఒకేసారి ఎదుర్కోవడం సాధ్యం కాదని ఉక్రెయిన్ యుద్ధంతో తేలిపోయింది. ఉక్రెయిన్ యుద్ధాన్ని రష్యాకు అనుకూలంగా పరిష్కరించి రష్యాను మంచి చేసుకుని చైనాను ఒంటరి చేయాలనేది అమెరికా ఆలోచన కావచ్చు. 1970లలో రష్యాను ఒంటరి చేయడానికి కిసింజర్ దౌత్యనీతితో చైనాను అమెరికా దగ్గరికి తీసుకున్నది. అప్పటివరకు తైవాన్ ప్రత్యేక అస్తిత్వాన్ని గుర్తించిన అమెరికా, చైనాతో దోస్తీ కొరకు తైవాన్‌ను చైనా అంతర్భాగంగా గుర్తించింది. అదే అమెరికా వారం క్రితమే తైవాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించే విధంగా తన వెబ్‌సైట్‌లో మార్పులు చేసింది. రష్యా దోస్తీ కొరకు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతాన్ని రష్యాలో భాగమే అని కూడా అమెరికా అనవచ్చు. ఈ నేపథ్యంలో యూరప్ దేశాలు కొన్ని చైనాకు దగ్గర కావచ్చు, కొన్ని అమెరికా వైపు ఉండవచ్చు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపులో నూతన కూటములు ఏర్పడే క్రమం కూడా ఉంది. అలాగే, అమెరికా కొత్త కూటమికి అనుకూలంగా ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారమవుతుందనీ అనుకోవచ్చు.



# ఈ యుద్ధంలో అంతిమ విజయం అమెరికాదే?

గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపే ప్రయత్నంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 90 నిమిషాలపాటు పుతిన్‌తో టెలీ ఫోనులో సంభాషించిన తర్వాత శాంతి చర్చల ప్రారంభానికి సౌదీ అరేబియా రాజధాని రియాద్‌ను ఎన్నుకొన్నారు. అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ నాయకత్వంలో ఫిబ్రవరి 18 తేదీన మంతనాలు జరిపి తొందరలోనే ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించాలనుకొన్నారు. ట్రంప్ మాత్రం ఈ సంప్రదింపులలో పాల్గొనవలసిందిగా అటు ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని గానీ, ఇటు యూరప్ దేశా లను కానీ ఆహ్వానించక పోవటంతో పారిస్‌లో పోటీగా శాంతిచర్చలకు యూరప్‌లోని ప్రధాన దేశాధినేతలు సమావేశమవ్వటంతో ఒక్కసారిగా నాటో దేశాల మధ్య ఆధిక్యత బయటపడింది.

యుద్ధాన్ని ఆపితే ప్రతిఫలంగా కొన్ని తాయిలా లను ట్రంప్ రష్యాకు ఇస్తానన్నారని అనధికార వార్తలు వస్తున్నాయి. వీటిల్లో ముఖ్యమైనవి ఉక్రెయిన్‌కు భవిష్యత్తులో నాటో సభ్యత్వం ఇవ్వరు. అలాగే ఇప్పటి వరకూ యుద్ధంలో రష్యా స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ ప్రాంతం, లోగడ తీసుకొన్న క్రిమియా భాగం రష్యా ఆధీనం కిందకు వస్తుంది. అమెరికా, ఉక్రెయిన్‌లు ఈ ప్రాంతాల్ని దౌత్యపరంగా గుర్తించాలి.

రష్యా ఆధీనంలో ఉన్న భూభాగంలోని 50,000కోట్ల డాలర్ల విలువ చేసే లిథియం, టైటానియం నిక్షేపాలను అమె రికా పొందుతుంది. పశ్చిమాసియాలో రష్యా అమెరి కాలు ఒకరికొకరు మద్దతునిచ్చుకొని అవసరమైతే చైనా వ్యతిరేక కూటమి ఏర్పాటుకు సన్నాహాలు చేయవచ్చు. పాలస్తీనియన్లను గాజా నుండి పారదోలటంలోనూ, ఇరాన్‌పై యుద్ధం చేస్తే రష్యా మద్దతును పొందడానికే ట్రంప్ ప్రయత్నం చేయవచ్చు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ప్రతిపాదనలను తోసిపుచ్చి, ఉక్రెయిన్, అమెరికా వలసవాద దేశం కాజాలదన్నాడు. ట్రంప్ విధానాలు యూరప్‌పై దాడిగా ప్రముఖ యూరప్ పత్రికలు రాశాయి. ఈ విధానాలు 'ట్రాన్స్ అట్లాంటిక్ కూటమి' పతనానికి దారి తీస్తుందని వ్యాఖ్యానించాయి. యూరప్ భద్రతా సవాళ్లను చర్చించి మిలిటరీ పరంగా యూరప్ దేశాలు తమ జీడీపీ నుండి 3 నుండి 5 శాతం వరకూ ఖర్చు చేయాల్సి వస్తుందని దేశాధినేతలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే యూరపు ఆర్థికవ్యవస్థలు ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో తిరోగమన దిశలో పయనిస్తున్నాయి. ఇంకా మిలిటరీ ఖర్చు పెరిగితే ప్రజలపై అదనపు భారం పడే ప్రమాదముంది.

ఉక్రెయిన్ ఆన్‌లైన్ పత్రిక 'స్ట్రార్నా' ట్రంప్, పుతిన్‌ల శాంతి ఒప్పందాలను లీక్ చేసింది. దీన్ని అనుసరించి ఏప్రిల్ 20 నాటికి పరిపూర్ణ కాల్పుల విరమణ జరగాలని, ఉక్రెయిన్ ఆక్రమించిన రష్యా భూభాగం కుర్స్క్‌ను తిరిగి రష్యాకు ఇవ్వాలని, తొందరలోనే పుతిన్, ట్రంప్‌లు మాస్కోలో, వాషింగ్టన్‌లో కల్సుకొంటారని, జెలెన్స్కీ, పుతిన్‌లు సౌదీ అరేబియాలో కలుసుకోవచ్చని అభిప్రాయపడింది. అధికారికంగా ఈ షరతులన్నీ మే 9 నుండి అమలులోకి రావచ్చని తెలిపింది. అయితే ఇవేవీ జరుగలేదు. నిన్న శనివారం కూడా యుద్ధం కొనసాగింది. రష్యా కొత్తగా ఉక్రెయిన్ గ్రామాన్ని ఒక దాన్ని ఆక్రమించుకుంది.

**చైనాను ఎదుర్కొనే వ్యూహం**

తాను అమెరికా అధ్యక్షునిగా ఉండి ఉంటే అప్పట్లో యుద్ధాన్ని జరిపించే వాడిని కాదని ట్రంప్ ఇప్పటికే అనేకసార్లు చెప్పారు. 3 సంవత్సరాల యుద్ధంతో ఉక్రెయిన్ తీవ్ర నష్టాల పాలయ్యింది. సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందిన ఈ యూ దేశాల ఆర్థిక వ్యవస్థలు మాంద్యంలో కూరుకోవటం, తిరుగులేని అణుశక్తిగా, మిలిటరీశక్తిగా ఇప్పటికే రష్యా ఉండి, అపారమైన ఖనిజ సంపద కల్గి ఉండటంతో ట్రంప్ రష్యాపై మొగ్గు చూపు తున్నారు. భౌగోళికంగా వ్యూహాత్మకంగా రష్యా సహా యంతో చైనాను చుట్టు ముట్టటం తేలిక అనుకోవటం ట్రంప్ ఆలోచన కూడా కావచ్చు. ఉక్రెయిన్‌కు ఆర్థిక సహాయాన్ని అందించటం కూడా అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారం కావటం మరొక కారణం కాగా, అమెరికా మార్కెట్లకు రష్యా కొత్తద్వారాలను తెరుస్తుందని ఆశ పడటం మరొక కారణం కావచ్చు. అసలు యుద్ధం ప్రారంభించటానికి ప్రధాన కారణం రష్యాను ముక్కలుగా చేసి, దాని అపార ఖనిజసంపదను దోచుకోవటానికే ననేది జగమెరిగిన సత్యం. శాంతి చర్చలతో రష్యా అధ్యక్షుడు పుతిన్ విజేతగా నిలువనున్నాడు. అమెరికా ఉక్రెయిన్‌కు మద్దతు పలికి ఓటమిపాలవుతూ ఇప్పుడు ట్రంప్ రూపంలో శాంతి ఒడంబడిక ద్వారా నెగ్గే ప్రయత్నం చేస్తోంది. రష్యాకి సంబంధించిన 30వేల కోట్ల డాలర్లను అమెరికా బ్యాంకుల్లో స్తంభింపజేసి, ఉక్రెయిన్‌లో ఖనిజ సంపదపై కన్నేసిన అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థ నైజాన్ని ప్రపంచానికి తెలిపింది. తాజా వార్తలు అందే సమయానికి ట్రంప్ తన సహజధోరణిలో మాట మార్చి ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణకు దిగిందని ప్రకటించారు. యుద్ధ పరిసమాప్తి గురించి వాషింగ్టన్... రష్యాతో చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్ తమతో ఖనిజ ఒప్పందాలను కుదుర్చుకుంటుందని ప్రకటించారు. మొత్తానికి ఈ యుద్ధం వల్ల అమెరికా ప్రయోజనాలు నెరవేరబోతున్నాయన్నమాట!

**నేటితో రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు**

2025 ఫిబ్రవరి 24 నాటికి రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై మూడేళ్లవుతోంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో చోటు చేసుకున్న భయంకర యుద్ధం ఇదే. ఉక్రెయిన్‌లో 20 శాతం భూభాగాన్ని రష్యా ఆక్రమించింది. ఈ యుద్ధం వల్ల 2024 నవంబర్ నాటికి ఉక్రెయిన్‌కు సంభవించిన మొత్తం ఆస్తి నష్టం 170 బిలియన్ డాలర్లు అని 'కేఎస్‌ఈ ఇనిస్టిట్యూట్' అంచనా. ఉక్రెయిన్ సైనికులు 80వేల మంది చనిపోయినట్టు, 4 లక్షల మంది గాయపడినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' అంచనా. రష్యా పౌరులు కొద్దిమందే మరణించినా సైనికులను మాత్రం పెద్ద సంఖ్యలోనే కోల్పోయిందని వార్తలు. అందుకే అది కిరాయి సైనికులను రంగంలోకి దించింది.

# భూతల స్వర్గం అలంపూర్ క్షేత్రం



దక్షిణ కాశీగా శ్రీశైలం మహా క్షేత్రానికి పశ్చిమ ద్వార క్షేత్రం గాను తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద శైవ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతూ భూతల స్వర్గాన్ని తలపించే నవలింగ దివ్యధామ మైన అలంపురం క్షేత్రంలో అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి కాక తెలంగాణ వ్యాప్తంగా మరియు ఆంధ్రప్రదేశ్ రాయచూరు ప్రాంతాల నుండి కూడా భక్తులు ఈ క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చి ఇక్కడ బాల బ్రహ్మేశ్వర స్వామివారికి రుద్ర అభిషేకాలు జోగులాంబ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తుంటారు. 30 వేల నుండి 50 వేల మంది దాకా భక్తులు ఆలయాన్ని దర్శించుకునే అవకాశం ఉందని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు సాధారణ దర్శనాలకు అభిషేకాలకు ప్రత్యేక దర్శనాలకు శీఘ్రదర్శనలు అతి శీఘ్ర దర్శనాలకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. కాగా సోమవారం ఈ క్యూలైన్లను స్థానిక తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ ఆలయ ఈవో చైర్మన్ ప్రధాన అర్చకులు ఆలయ పాలకమండలి సభ్యులు పరిశీలించారు. తుంగభద్ర నదిలో నీటి నిల్వ శాతం తక్కువగా ఉండటం నదిలో అక్కడక్కడ ప్రమాదకరపు గుంతలు ఉండటం చేత ప్రమాద సూచికలను తెలియజేసే సూచిక బోర్డులతో పాటుగా నది తీరంలో వాటర్ షవర్లను ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి రోజు ఉదయం 5 గంటల నుండి లింగోద్భవన కాలం అంటే అర్ధరాత్రి ఒంటిగంట వరకు స్వామివారికి రుద్రాభిషేకాలు నిరంతరంగా జరుగుతూనే ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా మహాశివరాత్రి రోజు జాగరణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములు దీక్షా విరమణ చేసేందుకు శ్రీశైల పశ్చిమ ద్వార క్షేత్రమైన అలంపురం పుణ్యక్షేత్రంలో కూడా తగు ఏర్పాట్లు చేశారు. లింగోద్భవన కాలంలో ప్రధాన ఆలయమైన బాల బ్రహ్మేశ్వర స్వామి వారి శిఖరాగ్ర భాగం నుండి శివజ్యోతిని ఆకాశంలోకి వదిలేందుకు ఏర్పాటు చేశారు శివజ్యోతిని దర్శించుకున్న భక్తులు మాల విరమణను నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా బ్రహ్మోత్సవాల కొరకు నవబ్రహ్మ గోశాల బ్రహ్మేశ్వర ఉద్యానవనం మధ్య విశాలమైన యాగశాలను ఏర్పాటు చేశారు అక్కడ ఐదు రోజుల పాటు ఆవాహిక దేవత హోమాలు ప్రతిరోజూ,





త్రికాల సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఆలయంలో ప్రతిరోజు త్రికాల సమయాల్లో ఆలయం చుట్టూ అష్టదిక్పాలకులకు ఉత్సవ బలి బేరి మంగళ వాయిద్యాల మధ్య బలహీన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. ప్రతిరోజు గుండా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారు భక్తులను అనుగ్రహించేందుకు రథోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే ఈ యొక్క బ్రహ్మోత్సవాలపై విస్తృతస్థాయిలో ప్రచారం చేశారు. జాతీయ రహదారిని అనుకుని ఉన్న అలంపురం చౌరస్తా దగ్గర విద్యుత్ దీపాలతో స్వాగతం తోరణాన్ని దేదీప్యమానంగా అలంకరించారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానాలు, అల్పాహారాలు, ప్రసాదాలు నిమ్మరసం, మజ్జిగ ప్యాకెట్లు, ఇచ్చేందుకు ఆలయ అధికారులు రంగం సిద్ధం చేశారు.

**ఆలయ చరిత్ర :-**

పూర్వం బ్రహ్మదేవుడు మునీశ్వరుల శాపగ్రస్తమ్ చేత బ్రహ్మత్వాన్ని కోల్పోతారు. ఈ క్రమంలో మళ్లీ తిరిగి బ్రహ్మత్వాన్ని సంపాదించుకునేందుకు ఉత్తర వాహిని తుంగభద్రా నది తీరమైన ప్రస్తుత అలంపురం పుణ్యక్షేత్రంలో బ్రహ్మదేవుడు పరమేశ్వరుల గురించి గొప్ప తపస్సును ఆచరిస్తాడట. బ్రహ్మదేవుడి తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై బ్రహ్మకు బ్రహ్మత్వాన్ని ప్రసాదిస్తాడట. బ్రహ్మ ప్రేరణ చేత ఇక్కడ స్వామి వారు స్వయంగా ఉద్భవించారు కాబట్టి బ్రహ్మేశ్వరుడు అనే పేరు వచ్చింది .. విగ్రహం చిన్నగా ఉండడం చేత బాలబ్రహ్మేశ్వరుని కూడా పిలుస్తున్నారు. అన్ని లింగాలకు భిన్నంగా ఇక్కడ ఈశ్వరుడు "గోష్పాదముద్రిక రసాత్మక లింగం"... అంటే ఆవు పాదం వేస్తే ఎలాంటి ఆకృతి కలిగి ఉంటుందో ఆ యొక్క ఆకృతిలో ఇక్కడ స్వామి వారు ఉద్భవించారు. ఈ విగ్రహానికి అభిషేకం చేసిన తర్వాత పరమేశ్వరుడికి పై భాగంలో ఉన్న ధారా పాత్రలో నీటిని తొలగించినప్పటికీ కొంత సమయం తర్వాత విగ్రహంలో నుండి ఒక రకమైనటువంటి తేమ ఉండటం గమనించవచ్చు.. ఇలా పూర్వం విగ్రహం నుంచి కొన్ని రకాలైన రసాలు వెలబడుతుండగా ఈ ప్రాంతానికి రససిద్ధులు రావడం జరిగింది. వారి దగ్గర ఉన్న "పరుష వేధి" మూలిక సహాయం చేత కొన్ని రకాలు అయినటువంటి ప్రయోగాలు జరిపి బ్రహ్మేశ్వరుడు విగ్రహం నుంచి బంగారాన్ని తయారు చేశారట. ఇలా తయారు చేసిన బంగారం చేత ఇదే ప్రాంగణంలో బాలబ్రహ్మేశ్వరుడి ఆలయంతో పాటుగా చుట్టుముట్టు అదనంగా మరొక ఎనిమిది ఆలయం నిర్మాణం చేశారు. ఇందులో ప్రధానంగా బాల బ్రహ్మ, గరుడ బ్రహ్మ, వీర బ్రహ్మ, విశ్వ బ్రహ్మ, కుమార బ్రహ్మ, తారక బ్రహ్మ, పద్మ బ్రహ్మ, ఆర్క బ్రహ్మ, స్వర్గ బ్రహ్మ, ఇలా తొమ్మిది ఆలయాల సముదాయం చేత నవలింగ దివ్యధామంగా నవబ్రహ్మ ఆలయాల సముదాయంగా పిలవబడుతున్నాయి. యావత్ ప్రపంచంలోనే నవ బ్రహ్మాలయాలు ఒక అలంపురం పుణ్యక్షేత్రంలో తప్ప మరి ఎక్కడా లేవు. ఈ నవబ్రహ్మాలయాలు అనేవి నవగ్రహాలకు అధిష్టానదైవంగా చెప్పబడుతున్నాయి. నవబ్రహ్మ ఆలయాలను కూడా దర్శించుకుని అందుకు ప్రధానమైన బాల బ్రహ్మేశ్వరుని అభిషేకించిన నవగ్రహ ఈతి బాధలు అన్నీ కూడా ఏకకాలంలో తొలగిపోతాయని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. అదేవిధంగా ఇక్కడి పుణ్యక్షేత్రంలో అనేక శివలింగాలు దర్శనమిస్తాయి. ఎక్కడ ఏ లింగాన్ని నిశితంగా పరిశీలించినా ప్రతి లింగం పైన బ్రహ్మ సూత్రం కలిగి ఉండడం ఈ క్షేత్రం యొక్క గొప్పతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అందుకే ఈ క్షేత్రంలో చండీ ప్రదక్షిణ సోమ సూత్ర0 వంటి నిబంధనలు వర్తించదు. అంతేకాకుండా ఇక్కడి సంగమేశ్వరాలయం మరియు 24 ఆలయాల సముదాయమైన పాపనాసి ఆలయం నగరేశ్వరాలయం కంచి కామాక్షి వెంకటేశ్వర స్వామి దత్తాత్రేయుడు, సూర్యనారాయణ స్వామి, యోగ నరసింహస్వామి వంటి ఆలయాలు అనేకం దర్శించుకోవచ్చు.

**శ్రీశైల మహా క్షేత్రానికి పశ్చిమ ద్వారా క్షేత్రంగా విరసిన ఈ ఆలయాలు దక్షిణ కాశీగా పిలవబడుతున్నాయి. స్కాంద పురాణంలోని శ్రీశైలం సనాత కుమార సంహిదంలో ఈ విధంగా చెప్పబడింది.**

"బ్రహ్మేశోయం స విశ్వేశః
సా కాశీ హేమలపురి
సా గంగ తుంగభద్రేయం
సత్యమేతం నాశంసయః"

**అంటే....**

కాశీలోని విశ్వేశ్వరుడు అలంపురంలోని బాలబ్రహ్మేశ్వరుడు సమానమైనటువంటి శక్తి కలవారు. అక్కడ కాశీ అయితే ఇక్కడ హేమలాపురం (ప్రస్తుత ఆలంపురం) అక్కడ ఉత్తర వాహిని గంగా నది ప్రవహిస్తుండగా అలంపూర్లో ఉత్తర వాణి తుంగభద్రా నది ప్రవహిస్తుంది. అష్టాదశ శక్తి పీఠాలలో కాశీలో అమ్మవారు విశాలాక్షి కొలువై ఉండగా, అలంపురంలో శక్తిపీఠంగా జోగులాంబ అమ్మవారి భక్తులకు దర్శనమిస్తున్నారు. కాశీలో ఉన్న అనేక వంటి పోలికలకు తత్ సమానంగా అలంపురంలో అగుపిస్తుండడం చేత ఈ క్షేత్రానికి దక్షిణ కాశీగా పిలవబడుతుంది.

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తొలిరోజు అనగా 25వ తేదీ ఉదయం 8 గంటల నుండి ఆనతి స్వీకరణ గోమాతకు పూజలు ఆలయ ప్రదక్షిణలు యాగశాల ప్రదక్షణలు గణపతి పూజ పుణ్యాహవాచనం రిత్విక్ వరణ మహా కలశ స్థాపన మృత్ సంగ్రహణ అంకురారోపణ షట్ పాత్ర ప్రయోగం, ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు ఉంటాయి.**

26వ తేదీ మహాశివరాత్రి రోజు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు రుద్రాభిషేకాలు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు యామకాల పూజలు నిర్వహించబడతాయి. 27వ తేదీ తెల్లవారుజామున జోగులాంబ సమేత బాల బ్రహ్మేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం ఉంటుంది. అనంతరం అదే రోజు నంది వాహనంపై సాయంత్రం రావణ వాహనంపై పురవీర్లగుండా రథోత్సవం నిర్వహించబడతాయి. 27వ తేదీ సాయంత్రం తీరు మైదానంలో పెద్ద ఎత్తున రథోత్సవం ఉంటుంది. 28వ తేదీ ఉదయం సాయంత్రం రథోత్సవం పారువేటటువంటి కార్యక్రమాలు ఉంటాయి. ఒకటవ తేదీ తీర్థావళి త్రిశూల స్నానం ధ్వజ అవరోహణ పూర్ణాహుతితో కార్యక్రమాలు పరి సమాప్తి అవుతాయి.

**- దిండిగల్ ఆనంద్ శర్మ ఫ్రీ ల్యాన్స్ జర్నలిస్ట్...**



# కళ్యాణం... కమనీయం





**కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీలో శ్రీ లక్ష్మీ పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో త్రయా త్రిశాంత్ 33 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయ సాంప్రదాయ దుస్తులను ధరించి కల్యాణోత్సవాన్ని తిలకించారు కళ్యాణోత్సవంలో కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు తో పాటు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కృషి, పట్టుదల తో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం**

**మేడ్చల్ :** కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. సోమవారం కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మబండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భగా కలెక్టరు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి తరువాత ఏ కోర్సు తీసుకోవాలి అనే అంశం పై వారికి క్షుణ్ణంగా అర్థమయ్యేలా దిశ నిర్దేశం చేయాలని అన్ని పాఠశాలలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. కలెక్టరు తెలిపారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు



తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూరైందా అని, రివిజన్ ఎలా జరుగుతుందని, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు రాష్ట్ర విద్యా శాఖ ద్వారా అందజేసే FLN ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్ధ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ల్యాబును కలెక్టరు ప్రారంభించారు. ప్రతి విద్యార్థి 20 నిమిషాల నిడివితో పాఠలు వినాలని తప్పనిసరిగా నాలుగురోజులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్యాంప్రకాష్, తహసీల్దారు స్వామి, డిఈఓ విజయ కుమారి, పాఠశాల హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.



## శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కరపత్రాలు విడుదల

**ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శివాలయ నగర్ కాలనీలోని అతిపురాతన శివాలయంలో ఈనెల 26న శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కరపత్రాలను ఆలయ అర్చకులు చెరుకు శివకుమార్, అక్షయ్ కుమార్ శర్మ లు భక్తులతో కలిసి విడుదల చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, రుద్రాభిషేకం నిర్వహించి గర్భగుడి గోపురం, మహాగణపతి గోపురం, విజయదుర్గ అమ్మవారి గోపురం మరియు దంపతుల నవగ్రహాలు, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి శనేశ్వరుడు, రాహువు కేతువుల ప్రతిష్ట చేయున్నట్లు వారు తెలిపారు. అనంతరం సాయంత్రం 7గంటలకు శివపార్వతులకు కళ్యాణ మహోత్సవ వేడుకలు చేపట్టునట్లు అదేవిధంగా రాత్రి 12 గంటలకు లింగోద్భవ రుద్రాభిషేకం ఉంటుందన్నారు. ఈ వేడుకలకు పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కరపత్రం విడుదల చేసిన వారిలో కోట్ల వెంకటేష్, శివలింగం, ఎంగలి యాదగిరి, ఎంగలి శ్రీధర్, తిరుపతయ్య, శ్రీను, కండే సుమన్, తేజ శ్రీ, సృజన, జయమ్మ, భాగ్యమ్మ, తిరుపతమ్మ తదితరున్నారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల ఉచిత వైద్య సేవ శిబిరం

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో**

**మేడ్చల్ :** అంబేద్కర్ స్టాచు బ్యాక్ సైడ్ అంగన్వాడి కేంద్రం లో ఉచిత వైద్య శిబిరం కంటి పరీక్ష బిపి చెకప్ హెల్త్ ఇష్యూస్ రక్త పరీక్ష తగు పరీక్షలు నిర్వహించడం జరిగింది బస్తి పెద్దలు మరియు వివిధ కాలనీల వారు పాల్గొనడం జరిగింది



## నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆర్థిక సాయం

**తలకొండపల్లి :** తలకొండపల్లి మండల మండలం అంతారం గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి 1,00,000/రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో రాములు యాదవ్ జగదీష్ గుప్త కిషోర్ గుప్త బాల స్వామి ఆంజనేయులు వెంకటేష్ ఆమనగల్ & తలకొండపల్లి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

**వెల్దండ :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బస్నమోని శ్రీనివాసులు ఇటీవల మరణించారు విషయం తెలుసుకున్న వెల్దండ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితులు సోమవారం బస్నమోని శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగడ సానుభూతి తెలిపారు అనంతరం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు అందజేశారు భవిష్యత్తులో ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు బి శ్రీనివాసులు మల్లికార్జున్ పందెం కృష్ణారెడ్డి అల్వాల్ రెడ్డి పాండు అంతయ్య మణిపాల్ రెడ్డి శేఖర్ వెంకటేశ్వర్ తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాలు తనిఖీ

**వెల్దండ :** వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై కురుమూర్తి సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు అనంతరం ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ. రోడ్డుపై తమ వాహనాలు డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. హెల్మెట్ సీటు బెల్టు పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు. పరిమితికి మించి వేగం నడపడం సరైనది కాదన్నారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వవద్దని సూచించారు. రోడ్లపై ప్రయాణిస్తూ వాహనాలకు సంబంధించిన పత్రాలు వాహనాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, ఫోన్లో మాట్లాడుకుంటూ, రాంగ్ రూట్ వాహనాలు నడపవద్దని చెప్పారు సరైన నెంబర్ ప్లేట్ లేని 10 వాహనాలను సీల్ చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.




## ఎయిర్‌టెల్ కస్టమర్లకు యాపిల్ టీవీ+, యాపిల్ మ్యూజిక్ సేవలు..

కస్టమర్లకు మెరుగైన కంటెంట్ సేవలు అందించేందుకు ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ వినియోగదారులకు యాపిల్ టీవీ+, యాపిల్ మ్యూజిక్ కంటెంట్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీనికోసం టెక్ దిగ్గజం యాపిల్ తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈమేరకు ఎయిర్‌టెల్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సదుపాయం ఎయిర్‌టెల్ వైఫై, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు అందుబాటులో ఉండనుంది. రూ.999 అంతకంటే ఎక్కువ ధర ఉన్న ప్లాన్లపై వైఫై యూజర్లు యాపిల్ టీవీ+ కంటెంట్‌ను వీక్షించొచ్చు. పోస్ట్‌పెయిడ్ యూజర్లయితే ఇదే ప్లాన్లపై యాపిల్ టీవీ+ కంటెంట్‌తో పాటు అదనంగా ఆరు నెలల పాటు ఉచితంగా యాపిల్ మ్యూజిక్ యాక్సెస్‌ను పొందొచ్చని కంపెనీ ఆ ప్రకటనలో పేర్కొంది.

పోస్ట్ పెయిడ్ ప్లాన్లు : రూ.999, రూ.1,199, రూ.1,399, రూ.1,749

వైఫై ప్లాన్లు : రూ.999, రూ.1,099, రూ.1,599, రూ.3,999

కాగా.. గతేడాది ఆగస్టులోనూ ఎయిర్‌టెల్ కంపెనీ, యాపిల్‌తో ఇదేతరహా ఒప్పందం కుదుర్చుకుంది. అప్పుడు ఎక్స్‌ట్రీమ్ ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు యాపిల్ టీవీ+, యాపిల్ మ్యూజిక్ కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజా నిర్ణయంతో సాధారణ వైఫై, పోస్ట్‌పెయిడ్ యూజర్లూ ఈ సేవలు పొందొచ్చు. దీంతో కస్టమర్లు హాలీవుడ్, అవార్డ్ విన్నింగ్ సినిమాలు వీక్షించొచ్చు.

# ఐటీలో ఉద్యోగాల పండగ

**202425లో 1.26 లక్షల ఉద్యోగాలు**
**వచ్చే ఆర్థికంలోనూ అంతే స్థాయిలో అవకాశం**
**జీసీసీల్లోనే ఎక్కువ కొలువులు: నాస్కామ్ అంచనా**



**ముంబయి:** ఐటీ రంగంలో కొలువుల సందడి కొనసాగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా పాతికవేలకు పైగా కొత్త ఉద్యోగాలిచ్చిన ఈ రంగం, అదే స్థాయిలో వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఉపాధి కల్పించనుందని పరిశ్రమ సంఘం నాస్కామ్ వెల్లడించింది.

**58 లక్షల ఉద్యోగాలు**

ఐటీ సేవల కంపెనీలు, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ), ఇకామర్స్ కంపెనీలు.. ఇవన్నీ ఐటీ పరిశ్రమలో భాగమే. 202425లో ఇవన్నీ కలిపి 1.26 లక్షల కొత్త ఉద్యోగాలను ఇచ్చాయి. దీంతో ఐటీ రంగంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 58 లక్షలకు చేరింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ 202425 స్థాయిలో ఉపాధి అవకాశాలను ఐటీ రంగం కల్పించగలదని నాస్కామ్ అధ్యక్షుడు రాజేశ్ నంబియార్ తెలిపారు. దేశంలో జీసీసీల సంఖ్యవాటిల్లో ఉద్యోగాలు పెరుగుతున్నాయి. ప్రస్తుతమున్న 1760 జీసీసీల్లో 19 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు.

**ఇవి కీలకం**

కంపెనీలు కృత్రిమ మేధ(ఏఐ)ను అందిపుచ్చుకోవడం, అజెంటిక్ ఏఐకి గిరాకీ, జీసీసీల సంఖ్య పెరుగుతుండడం వంటివి ఐటీ పరిశ్రమ ధోరణినే మార్చివేస్తున్నాయి. బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, రిటెయిల్‌లోకి డిజిటల్ ఇంజినీరింగ్ విస్తరించడమూ కలిసి వస్తున్న అంశం. అంతర్జాతీయ ఎమ్ఎన్‌సీ (జీసీసీ సహా)లు, భారత సర్వీసు ప్రొవైడర్లు.. ఆదాయాల విషయంలో సమానంగా ఉంటున్నాయి.

**సరైన దిశగా ఆదాయ వృద్ధి**

'ఐటీ పరిశ్రమలో ఆదాయ వృద్ధి సరైన దిశగా పయనిస్తోంది. 202324లో 4%, 202425లో 5.1% వృద్ధి నమోదైంది. 202526లో ఐటీ రంగ ఆదాయం 300 బి.డాలర్లను అధిగమించాలంటే 6.1 శాతానికి పైగా వృద్ధి అవసరమవుతుందని రాజేశ్ నంబియార్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, అమెరికా టారిఫ్‌లు ఆందోళన కలిగిస్తున్నా, సెంటిమెంటు సానుకూలంగా ఉందని భావిస్తున్నారు.

**అమెరికా టారిఫ్‌ల ప్రభావమెంత?**

భారత ఐటీ రంగానికి అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 'ఐటీ రంగంపై అమెరికా అధ్యక్షుడి టారిఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుంది.. అమెరికా మార్కెట్లో ఏమవుతుందన్నది ఇప్పటికైతే అంచనా వేయలేకపోతున్నాం. మన ఐటీ రంగానికి 6062% ఆదాయాలు ఆ దేశం నుంచే వస్తున్నాయని మరచిపోకూడదు. చూద్దాం ఏమవుతుందో' అని నంబియార్ అన్నారు. ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ మాత్రం ట్రంప్ హెచ్చరికలు చూసి, భారత ఐటీ రంగం భయపడకూడదన్నారు. 'ట్రంప్ ప్రభుత్వం తీసుకునే చర్యలతో అమెరికా కంపెనీలు ప్రయోజనం పొందితే.. మన ఐటీ కంపెనీలకూ మంచిదే. అమెరికాలో ఇన్ఫోసిస్ బలమైన వ్యాపారాన్ని నిర్మించింది. హెచ్1బీ వీసాల సమస్య ఉండకుండా 60% స్థానిక నియామకాలే చేపట్టామ'న్నారు. '20 ఏళ్ల కిందట హెచ్1 బీ వీసాలనేవి పెద్ద సమస్య. స్థానిక నియామకాలతో ఇపుడు మనకు చాలా చిన్న సమస్య' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు.

**300 బి.డాలర్లకు ఆదాయాలు**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఐటీ రంగ ఆదాయాలు 202324తో పోలిస్తే 5.1% వృద్ధి చెంది 282.6 బిలియన్ డాలర్లకు చేరనున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం (202526)లో ఆదాయం 300 బి.డాలర్ల (సుమారు రూ.26 లక్షల కోట్ల)కు చేరొచ్చని నాస్కామ్ అంచనా.

# ప్రయాణికుల సంఖ్య పెరిగినా.. పరిశ్రమకు నష్టాలే!?

**విమాన ఇంధన అధిక ధర, అప్పులపై వడ్డీ ప్రధాన కారణాలు**
**విస్తరణ ప్రయోజనాలు రెండు, మూడేళ్లలో**

కొవిడ్19 తర్వాత దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. దేశంలోని ప్రధాన విమానాశ్రయాలతో పాటు చిన్న విమానాశ్రయాల్లోనూ రద్దీ ఎక్కువగా నమోదవుతోంది. అంతర్జాతీయ ప్రయాణాల సంగతీ చెప్పాల్సిన అవసరం లేదు. విదేశాల్లోని పర్యాటక ప్రాంతాలకు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు గతంలో ఎన్నడూ లేనంతగా తరలి వెళ్తున్నారు. ఐరోపా దేశాలతో పాటు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, మధ్య ప్రాచ్య దేశాలు, దుబాయ్, సింగపూర్, హాంకాంగ్‌లకు రాకపోకలు సాగిస్తున్న వారి సంఖ్య ఏటా పెరిగిపోతోంది. దీనికి తగ్గట్లుగా సదుపాయాలను విస్తరించే పనిలో విమానాశ్రయాల నిర్వహణ సంస్థలు నిమగ్నం కాగా, ప్రయాణికుల రద్దీకి తగ్గట్లుగా కొత్త విమాన సర్వీసులు ప్రారంభించడంలో విమానయాన సంస్థలు తలమునకలు అవుతున్నాయి. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇంతగా ప్రయాణికుల రద్దీ ఉన్నా, విమాన పరిశ్రమ నష్టాల్లోనే కొనసాగుతోంది. విమాన పరిశ్రమకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2,000 కోట్ల నష్టం వస్తుందని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నష్టాలు రూ.3,000 కోట్లకు మించుతాయని కన్సల్టింగ్ సేవల సంస్థ ఇక్రా లిమిటెడ్ తాజా నివేదికలో విశ్లేషించింది.

**ఆదాయాల్లో వృద్ధి ఎప్పుడంటే..**

కొవిడ్19 పరిణామాలతో విమాన పరిశ్రమ రెండేళ్ల పాటు భరించలేనంతగా నష్టపోయింది. ఆ తర్వాత కొంత కోలుకుంది. 202324లో రూ.1,600 కోట్ల మేర లాభాల్లోకి వచ్చింది. కానీ ప్రయాణికుల సంఖ్యలో అనూహ్యమైన పెరుగుదల వల్ల సేవలను విస్తరించేందుకు కొత్త విమానాలు సమకూర్చుకోవడం, సిబ్బంది నియామకాలు, నిర్వహణ వ్యయాల కోసం అధికంగా వెచ్చించాల్సి వచ్చింది. ఈ ఖర్చులకు తగ్గట్లు ఆదాయాలు లేనందునే, మళ్లీ నష్టాలు మొదలయ్యాయి. ఈ ఇబ్బందులు ఎక్కువ కాలం ఉండవని, రెండు మూడేళ్ల తర్వాత ఆదాయాలు, లాభాల్లో ఆకర్షణీయ వృద్ధి ఉంటుందన్నది పరిశ్రమ వర్గాల అంచనా. ప్రస్తుతం అన్ని సంస్థలు తమ కార్యకలాపాలను బహుముఖంగా విస్తరించే సన్నాహాల్లో ఉన్నాయి. సామర్థ్య పెరుగుదల వల్ల రెండు, మూడేళ్లలో సానుకూల ప్రయోజనాలు లభిస్తాయని, సంస్థల ఆదాయాలు బాగా పెరిగే పరిస్థితి ఉంటుందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఏడాది జనవరిలో ప్రయాణికుల సంఖ్య 2024 ఇదే నెలతో పోల్చితే 14.5% అధికమైంది. దీర్ఘకాలంలో విమాన పరిశ్రమ ఆకర్షణీయ వృద్ధి సాధిస్తుందని అంచనా వేస్తున్నారు.



ప్రస్తుత ఆటుపోట్లను తట్టుకునేందుకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగడం పరిశ్రమ ముందున్న అతిపెద్ద సవాలు.

**కారణాలేంటి?**

నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా టిక్కెట్ల ధరలు పెంచలేని పరిస్థితి, ఏటీఎఫ్ (విమాన ఇంధనం) ధర అధికంగా ఉండటం దీనికి ప్రధాన కారణాలని పేర్కొంది. విమాన సేవల్లో నిమగ్నమైన సంస్థలకు రుణభారం అధికంగా ఉంది. దీనిపై అధిక వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల, ఆయా సంస్థలపై ఆర్థిక భారం పెరుగుతోంది. దేశీయ సంస్థలు కొత్త విమానాల కోసం పెద్దఎత్తున ఆర్డర్లు ఇచ్చాయి. ఈ లోపుగా కొన్ని విమానాలను అద్దెకు తీసుకుంటున్నాయి. ఈ విమానాలు త్వరలో ఆయా సంస్థల చేతికి వస్తాయి. అప్పటి నుంచి వాటికి అద్దె చెల్లించటం, లేదా కొనుగోలు చేసిన విమానాలకు వాయిదాల రూపంలో డబ్బులు కట్టడం మొదలవుతుంది. ఇవన్నీ విమాన సంస్థల లాభాలపై ఒత్తిడి పెంచుతున్నాయని ఇక్రా విశ్లేషించింది.

# మార్కెట్లకు 'బ్లాక్ మండే'.. రూ.4లక్షల కోట్ల సంపద ఆవిరి

**ముంబయి:** దేశీయ మార్కెట్లపై బేర్ పట్టు కొనసాగుతోంది. ట్రంప్ టారిఫ్ భయాల నుంచి సూచీలు కోలుకోవట్లేదు. దీనికితోడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మార్కెట్లను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. ఫలితంగా సోమవారం సెషన్‌లో సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. మార్కెట్లు ఏకంగా 8 నెలల కనిష్ఠాలకు పడిపోగా.. ఈ ఒక్క రోజే దాదాపు రూ.4లక్షల కోట్లకు పైగా మదుపర్ల సంపద ఆవిరైంది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 200 పాయింట్లకు పైగా కుంగింది.

**రోజంతా నష్టాలే..**

అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో ఈ ఉదయం 74,893 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ (Sensex).. రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఒక దశలో 900 పాయింట్లకు పైగా దిగజారి 74,387 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. చివరకు 856.66 పాయింట్లు నష్టపోయి 74,454.41 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ (Nifty) 242.55 పాయింట్లు పతనమై 22,553.35 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 4 పైసలు క్షీణించి 86.72 వద్ద స్థిరపడింది. ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసీజీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ముఖ్యంగా ఐటీ, లోహ, టెలికం సూచీలు 2 శాతం మేర కుంగాయి. నిఫ్టీలో విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టాటా స్టీల్ షేర్లు నష్టాలను చవిచూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, హీరో మోటార్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి.



**మార్కెట్ పతనానికి కారణాలివే..**

విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఒక్క రోజే రూ.3,449.15 కోట్ల మేర పెట్టుబడులను విదేశీ మదుపర్లు వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరి మొత్తంలో రూ.23,740కోట్ల విదేశీ పెట్టుబడులు తరలిపోయాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐ అమ్మకాలు ఏకంగా రూ.లక్ష కోట్లు దాటడం గమనార్హం. ఈ ప్రభావం సూచీలపై తీవ్రంగా పడింది.

అమెరికాలో ట్రంప్ అధిక టారిఫ్‌ల అమలుతో అక్కడ ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదు కావొచ్చని, దాంతో బాండ్ల ప్రతిఫలాలు పెరిగి భారత్ వంటి వర్ధమాన విపణుల్లో విదేశీ మదుపర్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపబోరని బ్రోకరేజీ సంస్థ నోమురా అంచనా వేస్తోంది. ఇది సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

రష్యాఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నెలకొన్నాయి. ఇవి ఇప్పుడప్పుడే సద్దుమణిగేలా కన్పించట్లేదు.

ఇక, రూపాయి పతనం, అమెరికా డాలర్ రిజర్వ్‌లు తగ్గడం, దేశీయంగా కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండటం, జీడీపీ వృద్ధిపై ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్‌ను బలహీనపరుస్తున్నాయి.



## ఐటీలో వేతనాల పెంపు అంతంతే

**దిల్లీ:** వచ్చే ఆర్థిక సంవత్సరం (202526)లో ఐటీ రంగంలో వేతన పెంపులు మోస్తరుగానే ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొనడం, నైపుణ్యాల్లో మార్పులు, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం ఇందుకు కారణమని చెబుతున్నారు. 202526లో సగటు వేతనాల పెంపు 4 8.5 శాతం మధ్య ఉండొచ్చని, గత సంవత్సరాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కంపెనీలు వేతనాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయని టీమ్‌లీజ్ డిజిటల్ ఉపాధ్యక్షుడు కృష్ణ అంటున్నారు. వేతన బడ్జెట్‌లో విషయంలో కంపెనీలు చాలా పొదుపు పాటిస్తున్నాయని, సాధారణంగా పెంపులు చేపట్టే ఏప్రిల్‌జూన్‌ను మించి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. 'సంస్థలు నైపుణ్య ఆధారిత వేతనాలకు మారుతున్నాయి. ఖర్చుల నియంత్రణకు ద్వితీయ శ్రేణి నియామకాలు చేపడుతున్నాయి. వేతనాల పెంపు, రిటెన్షన్ బోనస్‌లు, ఈసాప్‌ల బదులు ప్రాజెక్ట్ ఆధారిత ప్రోత్సాహకాలను అమలు చేస్తున్నాయి' అని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వేతనాల పెంపు 5 8.5 శాతం మధ్య ఉండొచ్చని రీడ్ అండ్ విల్లో సీఈఓ జానూ మోతియానీ అంచనా వేస్తున్నారు. 'ఇప్పటికైతే రెండంకెల వేతనాల వృద్ధి ఉండకపోవచ్చు. ఐటీ రంగంలో అన్ని కంపెనీలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. 2025 ఏప్రిల్ నుంచి 48% శ్రేణిలో వేతనాల పెంపు ఉంటుందని టీసీఎస్ ప్రకటించింది. పరిశ్రమ ఇదే బాటలో నడవొచ్చు. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో, టెక్ మహీంద్రా తుది ప్రకటనలు చేయాల్సి ఉంది' అని అన్నారు. ఏఐ ఆధారిత సామర్థ్యాలు పెరగడం, ఖాతాదారుల డిమాండ్‌ల్లో మార్పులు వంటి ప్రభావం చూపుతున్నాయన్నారు. వలసల రేటు తగ్గడం కూడా వేతనాల పెంపు విషయంలో కంపెనీలు తొందరపడకపోవడానికి కారణమని తెలిపారు. 2023లో 18.3% ఉన్న సగటు వలసల రేటు, 2024లో 17.7 శాతానికి తగ్గింది. సగటు వేతనాల పెంపు 610 శాతం మధ్య ఉండొచ్చని అడెకో ఇండియా భావిస్తోంది. నైపుణ్యం కలిగిన మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులు, ఏఐతో సంబంధం ఉన్నవారు, మంచి పనితీరు చూపిన వారికి అధిక వేతనాల పెంపులు ఉంటాయని వెల్లడించింది. ఫ్రెషర్‌ల నైపుణ్యాల విషయంలో కంపెనీలు అప్రమత్తంగా ఉన్నాయని, వీరికి 24% వేతనాల పెంపు ఉంటుందని తెలిపింది.



## వ్యవసాయ రుణాలపై ఉష్ణోగ్రతల ప్రభావం

**దిల్లీ:** ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులతో వచ్చే అయిదేళ్లలో వ్యవసాయ, గృహ రుణాల్లో 30% బకాయిలుగా మారే ప్రమాదం ఉందని బీసీజీ నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు ఇప్పటికే సగటున 1.2 డిగ్రీలు పెరిగాయని, ఫలితంగా తీర ప్రాంతాల్లో వరదలు వస్తున్నాయని, వ్యవసాయ ఉత్పత్తి తగ్గిందని వెల్లడించింది. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్ల ప్రజల తలసరి ఆదాయం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు ఇచ్చే సగానికి పైగా రుణాలు, ప్రకృతిపై ఆధారపడ్డాయని.. సహజ విపత్తుల వల్ల వాటి లాభంపై ప్రతికూల ప్రభావం పడుతుందని నివేదిక వివరించింది. 2030 నాటికి దేశంలోని 42 శాతం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 2 శాతం వరకు పెరుగుతాయని అంచనా. వచ్చే అయిదేళ్లలో 321 జిల్లాల్లో ఉష్ణోగ్రతల పెంపు ప్రభావం పడనుంది. వాతావరణ మార్పులను బ్యాంకులు అవకాశంగా కూడా మలుచుకోవచ్చు. దేశంలో పునరుత్పాదక ఇంధన సంస్థలకు ఏడాదికి 150 బి.డాలర్ల వరకు రుణాల అవసరం ఉంది. 2070కు సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఈ రుణాలు అవసరమని బీసీజీ ఎండీ, పార్టనర్ అభినవ్ బన్సాల్ తెలిపారు.

## పదేళ్లలో భారత్‌యూకే వాణిజ్యం మూడింతలు!

**దిల్లీ:** భారత్‌యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుత 20 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.75 లక్షల కోట్ల) నుంచి వచ్చే పదేళ్లలో రెండింతలు లేదా మూడింతలు కానుంది. ఇందు కోసమే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద (ఎఫ్‌టీఏ) చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు ఇరు దేశాలు సోమవారం ప్రకటించాయి. మన దేశం నుంచి వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, యూకే నుంచి సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ జొనాథన్ రేనాల్డ్స్ ఈ ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య సమతౌల్యం సాధించేలా, పరస్పర ప్రయోజనాలు కలిగేలా ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఇండియాయూకే ఎఫ్‌టీఏ చర్చలు 2022 జనవరి 13 నుంచి జరుగుతున్నా, మధ్యలో విరామం ఏర్పడుతోంది. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ ఒప్పంద లక్ష్యం. దీని ప్రకారం రెండు దేశాలు ఎక్కువ ఉత్పత్తులపై కస్టమ్స్ డ్యూటీలను గణనీయంగా తగ్గించుకోవడం లేదా తొలగించడం చేయాల్సి ఉంటుంది. సేవల వాణిజ్యం, ద్వైపాక్షిక పెట్టుబడులకు ప్రోత్సాహం అందించాల్సి ఉంది. 202223లో భారత్‌యూకేల మధ్య 20.36 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. 202324లో ఇది 21.34 బి.డాలర్లకు చేరింది. భారత్‌కు అతిపెద్ద ఆరో పెట్టుబడిదారుగా యూకే ఉంది. 2000 ఏప్రిల్ నుంచి 2024 సెప్టెంబరు వరకు మన దేశం 35.3 బి.డాలర్ల ఎఫ్‌డీఐని యూకే నుంచి పొందింది.



ఎఫ్‌టీఏ 14వ విడత చర్చలు 2024 జనవరి 10న ప్రారంభమైనా, 2024 మేలో యూకే ఎన్నికల నేపథ్యంలో నిలిపివేశారు. యూకే ఐటీ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లోకి వృత్తి నిపుణులను తీసుకోవాలని, అనేక ఉత్పత్తులపై జీరో కస్టమ్ డ్యూటీ ఉండాలని భారత్ కోరుతోంది. స్కాచ్ విస్కీ, విద్యుత్ వాహనాలు, గొర్రె మాంసం, చాకొలేట్లు, కొన్ని మిఠాయిలపై దిగుమతి సుంకాన్ని గణనీయ స్థాయిలో తగ్గించాలని భారత్‌ను యూకే అడుగుతోంది. ఇప్పటి వరకు పరిష్కారం కాని సమస్యలను, తాజా చర్చల్లో ఒక కొలిక్కి తీసుకురావాలనుకుంటున్నట్లు ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి వీలుగా వ్యాపారాలు, నిపుణుల కోసం మరింత సరళ వీసా నిబంధనలు ఉండేలా చూడాలని మంత్రి పీయూష్ గోయల్ సమావేశంలో ప్రస్తావించారు. అయితే ఇమిగ్రేషన్ గురించి మాత్రం

# కివీస్‌తో కలిసి సెమీస్‌కు భారత్

### న్యూజిలాండ్‌కు వరుసగా రెండో విజయం
### 5 వికెట్లతో బంగ్లాదేశ్ ఓటమి
### బ్రేస్‌వెల్‌కు 4 వికెట్లు, రచిన్ సెంచరీ
### చాంపియన్స్ ట్రోఫీ నుంచి బంగ్లాదేశ్, పాకిస్తాన్ అవుట్

బంగ్లాదేశ్ స్పిన్నర్ రిషాద్ ఓవర్లో కవర్స్ దిశగా ఫోర్ కొట్టిన కివీస్ బ్యాటర్ బ్రేస్‌వెల్... ఈ షాట్‌తో చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ 'ఎ'లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సమీకరణం తేలిపోయింది. ఈ బౌండరీతో న్యూజిలాండ్, భారత్ అధికారికంగా సెమీఫైనల్లోకి ప్రవేశించాయి. డిఫెండింగ్ చాంపియన్, ఆతిథ్య జట్టయిన పాకిస్తాన్‌తో పాటు బంగ్లాదేశ్ కథ కూడా లీగ్ దశలోనే ముగిసింది. నిష్క్రమించిన రెండు జట్లు ప్రాధాన్యత లేని పోరులో గురువారం తలపడనుండగా... సెమీస్‌కు ముందు సన్నాహకంగా ఆదివారం కివీస్‌ను భారత్ ఎదుర్కోనుంది. కివీస్ కట్టుదిట్టమైన బౌలింగ్‌ను ఎదుర్కొనడంలో విఫలమైన బంగ్లాదేశ్ తొలి మ్యాచ్ తరహాలోనే పేలవ బ్యాటింగ్‌తో దాదాపు అదే స్కోరు సాధించగా... మరో 23 బంతులు మిగిలి ఉండగానే న్యూజిలాండ్ ఛేదనను అలవోకగా పూర్తి చేసింది. విరామం లేకుండా వరుసగా 10 ఓవర్లు వేసిన ఆఫ్‌స్పిన్నర్ బ్రేస్‌వెల్ నాలుగు కీలక వికెట్లతో ప్రత్యర్థి పని పట్టగా... బ్యాటింగ్‌లో రచిన్ రవీంద్ర సెంచరీ హైలైట్‌గా నిలిచాయి. గత చాంపియన్స్ ట్రోఫీలో తమను ఓడించి సెమీఫైనల్ చేరిన బంగ్లాదేశ్‌ను ఇప్పుడు కివీస్ అదే తరహాలో 5 వికెట్లతో ఓడించి సెమీస్ చేరడం విశేషం.



**రావల్పిండి:** చాంపియన్స్ ట్రోఫీలో వరుసగా రెండో విజయంతో మాజీ విజేత న్యూజిలాండ్ సెమీఫైనల్లోకి అడుగు పెట్టింది. ఇదే గ్రూప్‌లో రెండు విజయాలు సాధించిన భారత్ కూడా కివీస్‌తో పాటు సెమీస్ చేరింది. సోమవారం జరిగిన గ్రూప్ 'ఎ' లీగ్ మ్యాచ్‌లో కివీస్ 5 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది.
కెప్టెన్ నజ్ముల్ హుసేన్ (110 బంతుల్లో 77; 9 ఫోర్లు), జాకీర్ అలీ (55 బంతుల్లో 45; 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించగా... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' బ్రేస్‌వెల్ (4/26) నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్‌ను దెబ్బ తీశాడు. అనంతరం న్యూజిలాండ్ 46.1 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగులు సాధించి గెలిచింది. రచిన్ రవీంద్ర (105 బంతుల్లో 112; 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో సత్తా చాటగా... లాథమ్ (76 బంతుల్లో 55; 3 ఫోర్లు) రాణించాడు.

**నజ్ముల్ అర్ధసెంచరీ...**

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు తన్‌జీద్ (24; 1 ఫోర్, 2 సిక్స్‌లు), నజ్ముల్ ధాటిగా మొదలు పెట్టారు. తన్‌జీద్ రెండు సిక్స్‌లు బాదగా, జేమీసన్ ఓవర్లో నజ్ముల్ 3 ఫోర్లు కొట్టాడు. అయితే 9వ ఓవర్లోనే స్పిన్ బౌలింగ్‌ను మొదలు పెట్టిన కివీస్ ఫలితం సాధించింది. బ్రేస్‌వెల్ తొలి ఓవర్లోనే తన్‌జీద్ వికెట్ తీసి పతనానికి శ్రీకారం చుట్టగా... మిరాజ్ (13) మరోసారి విఫలమయ్యాడు. అయితే ఆ తర్వాత బ్రేస్‌వెల్ మళ్లీ బంగ్లాను దెబ్బ కొట్టాడు. 21 పరుగుల వ్యవధిలో బంగ్లా తౌహీద్ (7), ముష్ఫికర్ (2), మహ్మదుల్లా (4) వికెట్లు కోల్పోయింది. ఈ మూడు వికెట్లూ బ్రేస్‌వెల్ ఖాతాలోకే చేరాయి. ఈ దశలో నజ్ముల్, జాకీర్ కొద్దిసేపు వికెట్ల పతనాన్ని నిలువరించారు. 71 బంతుల్లో నజ్ముల్ అర్ధ సెంచరీ పూర్తయింది. నజ్ముల్‌ను అవుట్ చేసి రూర్కే ఈ జోడీని విడదీయగా... బంగ్లా మిగిలిన వికెట్లు కోల్పోయేందుకు ఎక్కువ సమయం పట్టలేదు. బంగ్లా ఇన్నింగ్స్‌లో డాట్ బాల్స్ ఏకంగా 178 ఉన్నాయి.

**శతక భాగస్వామ్యం...**

లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తొలి ఓవర్లోనే యంగ్ (0) అవుట్ కాగా, కొద్ది సేపటికే కేన్ విలియమ్సన్ (5) కూడా వెనుదిరిగాడు. కాన్వే, రచిన్ కలిసి మూడో వికెట్‌కు 57 పరుగులు జోడించిన తర్వాత కాన్వే పెవిలియన్ చేరాడు. అయితే రచిన్, లాథమ్‌ల భారీ భాగస్వామ్యం జట్టును గెలుపు దిశగా తీసుకెళ్లింది. ఈ ద్వయాన్ని విడదీసేందుకు బంగ్లా బౌలర్లు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఈ క్రమంలో 95 బంతుల్లోనే రచిన్ కెరీర్‌లో నాలుగో సెంచరీని అందుకున్నాడు. లాథమ్ కూడా 71 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఎట్టకేలకు విజయానికి 36 పరుగుల దూరంలో రచిన్‌ను బంగ్లా అవుట్ చేయగా, కొద్ది సేపటికే లాథమ్ కూడా నిష్క్రమించాడు. అయితే ఫిలిప్స్ (21 నాటౌట్), బ్రేస్‌వెల్ (11 నాటౌట్) కలిసి మిగతా పనిని పూర్తి చేశారు.

**స్కోరు వివరాలు**

**బంగ్లాదేశ్ ఇన్నింగ్స్:** తన్‌జీద్ (సి) విలియమ్సన్ (బి) బ్రేస్‌వెల్ 24; నజ్ముల్ (సి) బ్రేస్‌వెల్ (బి) రూర్కే 77; మిరాజ్ (సి) సాంట్నర్ (బి) రూర్కే 13; తౌహీద్ (సి) విలియమ్సన్ (బి) బ్రేస్‌వెల్ 7; ముష్ఫికర్ (సి) రచిన్ (బి) బ్రేస్‌వెల్ 2; మహ్మదుల్లా (సి) రూర్కే (బి) బ్రేస్‌వెల్ 4; జాకీర్ (రనౌట్) 45; రిషాద్ (సి) సాంట్నర్ (బి) హెన్రీ 26; తస్కీన్ (సి) కాన్వే (బి) జేమీసన్ 10; ముస్తఫిజుర్ (నాటౌట్) 3; నాహిద్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 25; మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 236.
**వికెట్ల పతనం:** 1-45, 2-64, 3-97, 4-106, 5-118, 6-163, 7-196, 8-231, 9- 236.
బౌలింగ్: హెన్రీ 9-0-57-1, జేమీసన్ 9-1- 48-1, బ్రేస్‌వెల్ 10-0-26-4, రూర్కే 10-1- 48- 2, సాంట్నర్ 10-1-44-0, ఫిలిప్స్ 2-0- 10-0.
**న్యూజిలాండ్ ఇన్నింగ్స్:** యంగ్ (బి) తస్కీన్ 0; కాన్వే (బి) ముస్తఫిజుర్ 30; విలియమ్సన్ (సి) ముష్ఫికర్ (బి) నాహిద్ 5; రచిన్ (సి) (సబ్) పర్వేజ్ (బి) రిషాద్ 112; లాథమ్ (రనౌట్) 55; ఫిలిప్స్ (నాటౌట్) 21; బ్రేస్‌వెల్ (నాటౌట్) 11; ఎక్స్‌ట్రాలు 6; మొత్తం (46.1 ఓవర్లలో 5 వికెట్లకు) 240.
వికెట్ల పతనం: 1-0, 2-15, 3-72, 4-201, 5-214.
బౌలింగ్: తస్కీన్ 7-2-28-1, నాహిద్ 9-0-43-1, మిరాజ్ 10-0-53-0, ముస్తఫిజుర్ 10-0-42-1, రిషాద్ 9.1-0-58-1, నజ్ముల్ 1-0-12-0.





# అదే నా బలహీనతైంది

**దుబాయ్:** పేలవ ఫామ్ నుంచి బయటపడుతూ విరాట్ కోహ్లి చక్కని శతకంతో ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. కవర్‌డ్రైవ్ బాగా ఆడతాడని అతడికి పేరు. కానీ తన ట్రేడ్ మార్క్ కవర్‌డ్రైవే తనను సంకట స్థితిలోకి నెడుతోందని, ఇటీవల అదే తన బలహీనతగా మారిందని కోహ్లి అంగీకరించాడు. ఈ షాట్ కోసం ప్రయత్నిస్తూ పదే పదే స్లిప్‌లో క్యాచ్ ఇస్తూ కోహ్లి ఇబ్బంది పడ్డ సంగతి తెలిసిందే. కానీ పాక్‌పై మాత్రం అతడు ముచ్చటైన కవర్ డ్రైవ్‌లతో ఆకట్టుకున్నాడు. "ఇది నాకు సంకటస్థితి. కొన్నేళ్ల నుంచి కవర్ డ్రైవ్ నా బలహీనతగా మారింది. కానీ ఆ షాట్‌తో నేను చాలా పరుగులు చేశా. ఈ రోజు నేను నా షాట్లను నమ్ముకున్నా. నా తొలి రెండు బౌండరీలు కవర్ డ్రైవ్ ద్వారా వచ్చాయి. అలాంటి షాట్ల వల్ల బ్యాటింగ్ చేస్తున్నప్పుడు నియంత్రణలోనే ఉన్నట్లు అనిపిస్తుంది. వ్యక్తిగతంగా నాకు అది మంచి ఇన్నింగ్స్. జట్టుకు ఇది మంచి విజయం" అని బీసీసీఐ పోస్ట్ చేసిన వీడియోలో కోహ్లి అన్నాడు. శతకం పూర్తి చేసే క్రమంలో కోహ్లి వన్డేల్లో 14 వేల పరుగులు పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో తన బాధ్యతలపై విరాట్ మాట్లాడుతూ.. "ఆ స్థానంలో బ్యాటింగ్ చేసేటప్పుడు ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటా. ముప్పు తప్పించడం, జట్టును గెలిచే స్థితిలో నిలపడంపై దృష్టిపెడతా. కుదిరితే ఛేదన పూర్తి చేస్తా. మ్యాచ్ పరిస్థితి ఎలా ఉన్నా.. కొన్నేళ్లలో నా పాత్రలో ఎలాంటి మార్పు లేదు" అని కోహ్లి వివరించాడు.



**కోహ్లి సెంచరీ కోసం లెక్కలు వేశా**

దుబాయ్: పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీ కోసం తాను కూడా లెక్కలు వేసుకున్నట్లు భారత ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ అన్నాడు. బ్యాటు అంచును తాకుతూ బంతి దూకుకెళ్లొద్దని ప్రార్థించినట్లు తెలిపాడు. కోహ్లి 86పై ఉండగా, జట్టు విజయానికి 19 పరుగులు అవసరమైన సమయంలో అక్షర్ క్రీజులో అడుగుపెట్టాడు. "చివర్లో కోహ్లి సెంచరీ కోసం నేను కూడా లెక్కలు వేసుకున్నా. బ్యాటు అంచును బంతి తాకడం లేదా మరేదైనా జరగొద్దని కోరుకున్నా. చాలా సరదాగా అనిపించింది. నా కెరీర్‌లో ఈ స్థాయి ఒత్తిడి ఉన్న మ్యాచ్‌ను క్రీజులో ఉండి చూడటం ఇదే తొలిసారి. కోహ్లి అద్భుతమైన సెంచరీ సాధించాడు. 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేసిన అనంతరం వికెట్ల మధ్య పరుగెత్తిన విధానం కోహ్లి ఫిట్‌నెస్ స్థాయికి నిదర్శనం" అని అక్షర్ వివరించాడు.

# సెంచరీతో మెరిసిన రవీంద్ర..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ2025లో న్యూజిలాండ్ మరో అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా రావల్పిండి వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపొందింది. దీంతో కివీస్ తమ సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. 237 పరుగుల లక్ష్యాన్ని కివీస్ కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయి 46.1 ఓవర్లలో చేధించింది. బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో యువ ఆటగాడు రచిన్ రవీంద్ర అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. గాయం నుంచి కోలుకుని వచ్చిన తొలి మ్యాచ్‌లోనే రవీంద్ర శతకొట్టాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే స్టార్ ప్లేయర్లు విల్ యంగ్, కేన్ విలియమ్సన్ వికెట్లు కోల్పోయిన కివీస్‌ను రచిన్ ఆదుకున్నాడు. డెవాన్ కాన్వేతో కలిసి స్కోర్‌ను బోర్డును ముందుకు తీసుకు వెళ్లాడు. ఈ క్రమంలో 95 బంతుల్లో తన నాలుగో సెంచరీ మార్క్‌ను రవీంద్ర అందుకున్నాడు. ఓవరాల్‌గా 105 బంతులు ఎదుర్కొన్న రచిన్.. 12 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 112 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు టామ్ లాథమ్(55), డెవాన్ కాన్వే(30) రాణించారు. బంగ్లా బౌలర్లలో టాస్కిన్ అహ్మద్, నహిద్ రాణా, ముస్తఫిజుర్ రెహ్మాన్, రిషాద్ తలా వికెట్ సాధించారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 236 పరుగులకే పరిమితమైంది. కివీస్ బౌలర్లలో స్పిన్నర్ మైఖల్ బ్రేస్‌వెల్ నాలుగు వికెట్లతో సత్తాచాటాడు. అతడితో పాటు విలియమ్ ఓ రూర్క్ రెండు, హెన్రీ, జామీసన్ తలా వికెట్ సాధించారు. బంగ్లా బ్యాటర్లలో కెప్టెన్ నజ్ముల్ హూస్సేన్ శాంటో(110 బంతుల్లో 9 ఫోర్లతో 77) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జాకర్ అలీ(45), రిషద్ హూస్సేన్(26) రాణించారు.




## ఆయన్ని బాగా మిస్ అవుతున్నా!

తెలుగులో ఒకప్పటి స్టార్ హీరోయిన్.. ప్రస్తుతం బాలీవుడ్‌కి మకాం మార్చిన కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. గతేడాది ఆమె.. బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. షూటింగ్ సమయంలో తన భర్తను మిస్ అవుతున్న విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాలో ఒక వ్యాఖ్య చేసింది రకుల్. "సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్‌స్‌ను ధరిస్తాను" అంటూ చెప్పుకొచ్చింది. దాంతోపాటు ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె 'జేబీ' అనే పేరుతో భర్త పేరును సూచించే హుడీని ధరించి సినీ ప్రియులను ఆకట్టుకుంది.




## ఒకేసారి కన్నడ.. ఇంగ్లిష్ భాషల్లో టాక్సిక్

'కేజీఎఫ్' సినిమాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు కథానాయకుడు యశ్. ఇప్పుడాయన 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్'తో గ్లోబల్ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి తగ్గట్లుగానే ఇప్పుడీ సినిమాని కన్నడతో పాటు ఇంగ్లీషులోనూ ఏక కాలంలో చిత్రీకరిస్తున్నారు. ఇలా ఓ కన్నడ సినిమా ఒకేసారి ఇంగ్లీషులోనూ తెరకెక్కుతుండటం ఇదే తొలిసారని ఆ చిత్ర వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇది మిగతా భారతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లోనూ డబ్ కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ.. "విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలతో ముడిపడి ఉన్న ఈ సినిమాని అన్ని ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాదించేలా రూపొందిస్తున్నాం

## వీరమల్లు గుండెనే ముల్లేకట్టినాదిరో..

హరి హర వీరమల్లు' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఆయన.. నిధి అగర్వాల్ జంటగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఓ పాట విడుదల చేయగా.. సోమవారం రెండో గీతాన్ని బయటకు వదిలారు. "కొల్లగొట్టినాదిరో.. కొల్లగొట్టినాదిరో.. కొల్లగొట్టి నా గుండెనే ముల్లే కట్టినాదిరో" అంటూ సాగుతున్న ఈ ప్రేమ గీతానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చగా.. చంద్రబోస్ సాహిత్యమందించారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల సంయుక్తంగా ఆలపించారు. ఈ పాటలో పవన్ నిధిల మధ్య కెమిస్ట్రీ, అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడల హుషారైన స్టెప్పులతో పాటు కీరవాణి సంగీతం, చంద్రబోస్ సాహిత్యం ఆకర్షణగా నిలిచాయి. 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ముస్తాబవుతోంది. ఇది రెండు భాగాలుగా విడుదల కానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో బాబీ దేవోల్, నాజర్, సునీల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కూర్పు: ప్రవీణ్ కెఎల్, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, వీఎస్ జ్ఞానశేఖర్.







సోమవారం మహాకుంభ మేళాకు హాజరై ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంలో స్నానం ఆచరిస్తున్న ప్రముఖ కథానాయిక కత్రినాకైఫ్.

# లాఠీ పట్టిన సర్కార్

అర్జున్ సర్కార్ లాఠీ చేత పట్టాడంటే... అక్కడ క్రూరత్వం అంటే ఏమిటో? అదెలా ఉంటుందో కనిపించి తీరాల్సిందే. అతని వాలకం చూస్తే ఇంతకీ పోలీసు అధికారేనా అనే సందేహం కలుగుతుంది ఎవ్వరికైనా. అలాంటి అర్జున్ సర్కార్ ఓ కేసు కోసం రంగంలోకి దిగాడు. మరి ఆ కేసుని ఎలా ఛేదించాడో తెలియాలంటే 'హిట్: ది థర్డ్ కేస్' చూడాల్సిందే. నాని కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. శ్రీనిధిశెట్టి కథానాయిక. డా.శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని పుట్టినరోజు సందర్భంగా సోమవారం టీజర్‌ని విడుదల చేశారు. ఒకే తరహాలో జరుగుతున్న హత్యలు, ఆ కేసు కోసం రంగంలోకి దిగిన పోలీసు అధికారి అర్జున్ సర్కార్ చుట్టూ తిరిగే కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు టీజర్ చాటుతోంది. అసలు పోలీసు ఆఫీసర్‌వేనా నువ్వు? అని అడగ్గా... 'అదే అనుకుని మోసపోయారు ఇన్నేళ్లు జనం. మీకు చూపిస్తా ఒరిజినల్' అంటూ అర్జున్ సర్కార్ పాత్రలో నాని కనిపిస్తారు. "క్రైమ్ థ్రిల్లర్ అనే మాటకి కొత్త నిర్వచనం చెప్పే కథ ఇది. నాని గాఢమైన నటన, ఆయన లుక్ ఆకట్టుకుంటుంది. సాంకేతిక బృందం పనితీరు మరో స్థాయిలో ఉంటుంద"ని సినీ వర్గాలు తెలిపాయి. మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సాను జాన్ వర్ఘీస్, సంగీతం: మిక్కీ జె.మేయర్, కూర్పు: కార్తీక శ్రీనివాస్.ఆర్, ప్రొడక్షన్ డిజైన్: శ్రీనాగేంద్ర తంగాల.



## నవ్వించే 'పెళ్లికాని ప్రసాద్'

'పెళ్లికాని ప్రసాద్'గా థియేటర్లలో సందడి చేయనున్నారు సప్తగిరి. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని అభిలాష్ రెడ్డి గోపిడి తెరకెక్కించారు. కె.వై.బాబు, భాను ప్రకాశ్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల సంయుక్తంగా నిర్మించారు. ప్రియాంక శర్మ కథానాయిక. మురళీధర్ గౌడ్, అన్నపూర్ణమ్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా నిర్మాత దిల్‌రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ ద్వారా మార్చి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. "ఇది ప్రేక్షకుల్ని ఆద్యంతం కడుపుబ్బా నవ్వించే సినిమా. సప్తగిరి పాత్ర అందర్నీ అలరించేలా ఉంటుంది. త్వరలో పాటలు, ట్రైలర్ విడుదల చేయనున్నాం" అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకి సంగీతం: శేఖర్ చంద్ర, ఛాయాగ్రహణం: సుజాత సిద్ధార్థ్.

Editor, Printed And Published Owned By Ediga Nagaraju, H.No: 84/188-A, Near YSR Statue, Shareen Nagar, Kalluru Mandal, Kurnool Dist. Printed At Maa Janani Publications, H.No: 84/119-2, Shareen Nagar, Kalluru Mandal, Kurnool Dist, Pin: 518 002,
RNI No: AP Tel/2019/77777, email address: hamsavoice@gmail.com. Contact No: +91 9949246060